టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : మంజులా దాసు
తెలంగాణ బుధవారం, 23 - ఏప్రిల్ - 2025 సంపుటి : 16 సంచిక : 266 పేజీలు 08 వెల : 6/-

## పేదల కష్టాలను తీర్చడమే

# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



- రాష్ట్ర ప్రజల అభిప్రాయాలకు భిన్నంగా ప్రభుత్వం వ్యవహరించదు
- భూభారతి అమలులో ప్రభుత్వ అధికారులు తప్పులు చేస్తే కఠిన చర్యలు తప్పవు
- తెలంగాణ ప్రజలకు వరంగా.. అమృతంగా, భూ భారతి తో సమస్యలకు పరిష్కారం..
- పైలట్ ప్రాజెక్ట్ గా మండలానికి ఒక గ్రామం ఎంపిక..

8లో..

# రేవంత్‌కు సిగ్గుంటే రాజీనామా చేయాలి

### ఎన్‌హెచ్‌ఆర్‌సీ నివేదిక సీఎంకు చెంపపెట్టు : కేటీఆర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అధికార మదంతో విర్రవీగుతున్న సీఎం రేవంత్‌రెడ్డి చర్యలకు జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) నివేదిక చెంపపెట్టులాంటిదని.. ఆయనకు సిగ్గుంటే వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. మంగళవారం నందినగర్ నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ లగచర్ల దళిత, గిరిజన ఆడబిడ్డలను పోలీసులు వేధింపులకు గురిచేశారని మానవ హక్కుల కమిషన్ తేల్చిందన్నారు. పరిగి పోలీస్‌స్టేషన్‌లో పోలీసులు రైతుల్ని విపరీతంగా కొట్టారని, పైగా ఈ విషయాన్ని మెజిస్ట్రేట్‌కు చెబితే మీ ఇంట్లోవాళ్లను కూడా తీసుకొచ్చి కొడతామని బెదిరించారన్నారు. ఘటన జరిగిన రోజు అక్కడలేని వ్యక్తులను, ఆ సంఘటనతో సంబంధంలేని రైతులను కూడా తీసుకొచ్చి పోలీసులు కొట్టారని ఎన్‌హెచ్‌ఆర్‌సీ నివేదిక ఇచ్చిందని తెలిపారు. బాధ్యులైన పోలీసులపై ఆరు వారాల్లోపు చర్యలు తీసుకోవాలని, వారిని సర్వీస నుంచి తొలగించాలని కమిషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిందని, ఒకవేళ ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే తామే తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించిందన్నారు. సొంత నియోజకవర్గంలోని ప్రజలపై పోలీసుల దాష్టీకానికి హోం మంత్రిగానూ వ్యవహరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. మూడేళ్లలో మళ్లీ బీఆర్ఎస్సే అధికారంలోకి వస్తుందని, రేవంత్‌రెడ్డికి ప్రైవేటు సైన్యంలాగా ఓవర్ యాక్షన్ చేస్తున్న పోలీసులను, ఆశాఖ అధికారులను వదిలిపెట్టేది లేదన్నారు.

## సివిల్స్ లో మహిళా శక్తి



- టాప్5 ర్యాంకుల్లో ముగ్గురు అమ్మాయిలు
- శక్తి దూబే ఫస్ట్ ర్యాంక్, హర్షిత్ గోయల్ సెకండ్ ర్యాంక్, 11వ ర్యాంక్ సాధించిన వరంగల్ యువతి సాయి శివాని, బన్నా వెంకటేశ్‌కు 15వ ర్యాంక్
- తెలుగు రాష్ట్రాల నుంచి చెప్పుకోదగ్గ ర్యాంకులు సాధించిన అభ్యర్థులు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

దేశవ్యాప్తంగా లక్షలాది మంది అభ్యర్థులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న యుపిఎస్‌సి సివిల్ సర్వీసెస్ పరీక్ష (సిఎస్‌ఇ) 2024 తుది ఫలితాలు వెలువడ్డాయి. యుపిఎస్‌సి ఈ మేరకే మంగళవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ ఫలితాల్లో 1009 మందిని యుపిఎస్‌సి ఎంపిక చేయగా వారిలో 725 మంది పురుషులు, 284 మంది మహిళలు ఉన్నారు. జనరల్ కేటగరీలో 335 మంది, ఇడబ్లుఎస్ నుంచి 109 మంది, ఒబిసి నుంచి 318 మంది, ఎస్‌సి కేటగరీ నుంచి 160 మంది, ఎస్‌టి కేటగరీ నుంచి 87 మంది ఎంపిక అయ్యారు. జాతీయ స్థాయిలో టాప్ 10 ర్యాంకర్ల జాబితాను కూడా యుపిఎస్‌సి ప్రకటించింది. వారిలో శక్తి దుబే, హర్షిత గోయల్, డోంగ్రే అర్చిత్ పరాగ్, షా మార్గి చిరాగ్, ఆకాశ్ గార్గ్, కోమల్ పూనియా, ఆయుషి బన్సల్, రాజ్‌కృష్ణ ఝా, ఆదిత్య విక్రమ్ అగర్వాల్, మయాంక్ త్రిపాఠి ఉన్నారు. ఈ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు తమ సత్తా చాటారు. సాయి శివాని 11వ ర్యాంకుతో సత్తా చాటగా, బన్నా వెంకటేశ్ 15వ ర్యాంకు, అభిషేక్ శర్మ 38వ ర్యాంకు, రావుల జయసింహా రెడ్డి 46వ ర్యాంకు, శ్రవణ్ కుమార్ రెడ్డి 62వ ర్యాంకు, సాయి చైతన్య జాదవ్ 68వ ర్యాంకు, ఎన్ చేతనరెడ్డి 110వ ర్యాంకు, చెన్నంరెడ్డి శివగణేశ్ రెడ్డి 119వ ర్యాంకు సాధించారు. టాపర్ శక్తి దుబే అలహాబాద్ విశ్వవిద్యాలయం నుంచి బయోకెమిస్ట్రీలో బిఎస్‌సి పట్టా పొందారు. ఆమె తన ఆప్షనల్ సబ్జెక్టుగా పొలిటికల్ సైన్స్, ఇంటర్నేషనల్ రిలేషన్స్‌తో పరీక్షకు అర్హత పొందినట్లు యుపిఎస్‌సి ఒక ప్రకటనలో తెలియజేసింది. హర్షితా గోయల్ బరోడా ఎంఎస్ విశ్వవిద్యాలయ నుంచి బికామ్ డిగ్రీ పొందారు. ఆమె తన ఆప్షనల్ సబ్జెక్ట్‌గా పొలిటికల్ సైన్స్, ఇంటర్నేషనల్ రిలేషన్స్‌తో పరీక్షకు అర్హత సాధించారు.

మిగతా 8లో..

# పర్యాటకులపై ఉగ్రపంజా




- మరో 20మంది పరిస్థితి విషమం
- జమ్మూ కశ్మీర్‌లోని పహల్‌గామ్ బైసరన్ లోయలో పాశవిక చర్య
- మృతుల్లో ఇద్దరు విదేశీ టూరిస్టులు
- గుర్తింపుకార్డులు చూసి మరీ గురిపెట్టి కాల్చిన ఉగ్రవాదులు
- ఇది తమ పనేనని లష్కరే తోయిబా అనుబంధ సంస్థ ప్రకటన
- ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని సహా పలువురి దిగ్భ్రాంతి

దశ్రీనగర్ : దక్షిణ కాశ్మీర్‌లోని ప్రధాన పర్యాటక కేంద్రం పహల్‌గామ్‌లో ఉగ్రవాదులు మంగళవారం విరుచుకుపడి 27 మందిని హతమార్చిన ట్లు, , కనీసం 20 మంది పరిస్థితి విషమంగా ఉందని అధికారులు వెల్లడించారు. మొదట్లో మృతుల సంఖ్య ముగ్గురిగానే భావించినప్పటికీ ఆ తర్వాత ఈ సంఖ్య భారీగా పెరిగింది. మృతుల సంఖ్యను ఇంకా నిర్ధారించుకుంటున్నట్లు జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తెలిపారు. 'ఇటీవలి సంవత్సరాల్లో మనం చూసిన దాని కన్నా దాడి మరింత పెద్దదే' అని ఆయన 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం సుమారు 3 గంటటకు ఉగ్రవాదులు బైసరన్ లోయలో కొండ దిగివచ్చి టూరిస్టులపై కాల్పులు ప్రారంభించారు. సుదీర్ఘ హరిత మైదానం కారణంగా 'మినీ స్విట్జర్లాండ్'గా తరచూ అభివర్ణిస్తుండే ఆ ప్రదేశాన్ని టూరిస్టులు పెద్ద సంఖ్యలో సందర్శిస్తుంటారు. మృతులో ఇద్దరు, ముగ్గురు విదేశీపర్యాటకులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. కర్నాటకలోని శివమొగ్గకుచెందిన ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి కూడా మృతుల్లో ఉన్నారు. తన కళ్ల ముందే తన భర్తను కాల్చి చంపినట్లు ఆయన భార్య విలపిస్తూ తెలిపింది. కాగా ఉగ్రవాదులు పర్యాటకులను పట్టుకుని ఎవరు ముస్లింలో, ఎవరు కాదో తెలుసుకుని మరీ ఎంపిక చేసి హతమార్చినట్లు చెబుతున్నారు. అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ తన కుటుంబంతో భారత్‌లో నాలుగు రోజుల పర్యటనలో ఉన్న సమయంలో ఈ ఉగ్ర దాడి చోటు చేసుకుంది. వాన్స్ మంగళవారం రాజస్థాన్‌లో ఉన్నారు. దాడి ప్రదేశానికి సంబంధించినదిగా భావిస్తున్న ఒక వీడియోలో పలువురు రక్తమోడుతూ, అచేతనంగా నేలపై పడి ఉండడం కనిపించింది. మహిళా టూరిస్టులు విలపిస్తూ, తమ సన్నిహితుల కోసం వెతుకుతుండడం కనిపించింది. 'నేను చాలా షాక్ తిన్నాను. మన సందర్శకులపై ఈ దాడి ఘోరాతిఘోరం. ఈ దాడికి పాల్పడినవారు పశువులు, మానవత్వం లేనివారు, ఖండనార్హులు. గర్హించేందుకు మాటలు చాలవు. మృతుల కుటుంబాలకు నా సానుభూతి' అని సిఎం ఒమర్ అబ్దుల్లా తెలిపారు. ఏళ్ల తరబడి తీవ్రవాదం కింద కొట్టుమిట్టాడిన తరువాత కాశ్మీర్ పర్యాటకుల రాకతో కళకళలాడుతున్న సమయంలో ఈ దాడి జరిగింది. 38 రోజుల అమర్‌నాథ్ యాత్ర జూలై 3న ప్రారంభం కానున్నది. క్షతగాత్రుల తరలింపునకు హెలికాప్టర్‌ను అధికారులు నియోగించారు. క్షతగాత్రులు కొందరిని స్థానికులు తమ గుర్రాలపై మైదానంలో నుంచి తీసుకువచ్చారని అధికారులు తెలియజేశారు. గాయపడిన 12 మంది టూరిస్టులను ఆసుపత్రిలో చేర్చుకున్నట్లు, వారందరి పరిస్థితి స్థిరంగా ఉన్నట్లు పహల్‌గామ్ ఆసుపత్రిలో ఒక వైద్యుడు చెప్పారు. 'నా భర్తను తలపై కాల్చారు, మరి ఏడుగురు కూడా ఈ దాడిలో గాయపడ్డారు' అని ఒక మహిళ ఫోన్‌లో 'పిటిఐ'తో చెప్పారు. ప్రాథమిక వార్తల ప్రకారం, ఉగ్రవాదులు బైసరన్ చుట్టూ ఉన్న దట్టమైన పైన్ అడవిలో నుంచి వచ్చారు. ఆ ప్రదేశం 1980 దశకంలో బాలీవుడ్ చిత్ర నిర్మాతలు, దర్శకులకు ప్రీతిపాత్రమైనది.

మిగతా 8లో..

# ఆ ఉగ్రమూకను వదిలిపెట్టం



- సౌదీ నుంచి హుటాహుటిన ప్రధాని వెనక్కి
- పహల్గాం దాడి క్రూరమైనది: ద్రౌపదీ ముర్ము
- భారత్‌కు మా సంపూర్ణ మద్దతు: ట్రంప్
- ఉగ్రవాదంపై సమష్టిగా పోరాడదాం: ఖర్గే
- కేంద్రం డొల్ల ప్రకటనలు కట్టిపెట్టాలి: రాహుల్
- ఉగ్రమూకలపై కఠినంగా వ్యవహరించాలి: రేవంత్

న్యూఢిల్లీ : పహల్గామ్‌లో ఉగ్రదాడిని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, వివిధ పార్టీల నాయకులు తీవ్రంగా ఖండించారు. అమాయకులైన పౌరులు, పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అత్యంత హేయమని 'ఎక్స్' వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. 'పహల్గాం ఉగ్రదాడి దిగ్భ్రాంతికరం. ఇదొక క్రూరమైన, అమానవీయ చర్య. అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకోవడం భయానకం. ఇది క్షమించరానిది. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాన'ని రాష్ట్రపతి పేర్కొన్నారు. అత్యంత హేయమైన ఉగ్రదాడి వెనుక ఉన్నవారిని చట్టం ముందుకు తీసుకొస్తామని, వారిని వదిలిపెట్టబోమని ప్రధాని స్పష్టం చేశారు. ఉగ్రమూకల దుష్ట ఎజెండా ఎప్పటికీ విజయవంతం కాదని, ఉగ్రవాదంపై పోరాడాలనే తమ సంకల్పం మరింతగా బలపడుతుందని పేర్కొన్నారు. రెండు రోజుల పర్యటనకు సౌదీ అరేబియా వెళ్లిన ప్రధాని.. ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో పర్యటనను కుదించుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. మంగళవారం రాత్రి సౌదీ ప్రభుత్వ అధికారిక విందులోనూ మోదీ పాల్గొనలేదు. బుధవారం ఆయన భారత్‌కు తిరిగి రావాల్సి ఉండగా.. మంగళవారం రాత్రే బయల్దేరుతున్నట్లు తెలిపారు. అమాయకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదులు కఠిన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా హెచ్చరించారు. పహల్గాం ఉగ్రదాడి మానవత్వానికి మచ్చ అని, ఉగ్రవాదంపై పోరులో దేశమంతా ఏకతాటిపై నిలుస్తుందని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే పేర్కొన్నారు. ఇకనైనా ప్రభుత్వం జమ్మూ కశ్మీర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయంటూ డొల్ల ప్రకటనలను కట్టిపెట్టి, బాధ్యత తీసుకోవాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సూచించారు. ఇలాంటి దారుణాలు మళ్లీ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. పహల్గాం ఉగ్రదాడి వార్త కలచివేస్తోందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు. ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు మద్దతుగా నిలుస్తామని ట్రంప్‌తో పాటు ఇజ్రాయెల్, అర్జెంటినా దేశాలు కూడా తెలిపాయి.

### కఠినంగా వ్యవహరించాలి: రేవంత్

పహల్గాం ఉగ్రదాడిపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండించారు. ఇలాంటి దొంగదెబ్బలతో భారతీయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరని పేర్కొన్నారు. ఉగ్రమూకల విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉగ్రదాడి పాశవిక చర్య అని, దోషులను వదలిపెట్టే ప్రసక్తే లేదని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జీ కిషన్‌రెడ్డి తెలిపారు. ఉగ్రవాదులది పిరికిపంద చర్య అని, దాడికి పాల్పడినవారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
23-04-2025
2

## తెలంగాణ తుర్క కాశ కార్మికుల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం

### మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్‌కి ఘన సన్మానం చేసిన రాష్ట్ర కమిటీ సభ్యులు



టైమ్స్ అఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

తెలంగాణ రాష్ట్రంలో రెక్కాడితే గానీ డొక్కాడని బ్రతుకులతో జీవనం కొనసాగిస్తున్న తరణంలో తెలంగాణ తుర్క కాశ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలు సార్లు తమ సమస్యలపై నిరంతరం ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి చట్టసభలలో కార్మికుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది.తెలంగాణ తుర్క కాశ కార్మికుల అభివృద్ధి కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో ఈ సందర్భంగా ఈరోజు హైదారాబాద్ లోని హజ్ హౌస్ లో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహ్మద్ ఉబేదుల్లా కొత్వాల్ కి తెలంగాణ తుర్క కాశ కార్మిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గజ మాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో తుర్క కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కె బడేసాబ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ షరీఫ్,ప్రధాన కార్యదర్శి సయ్యద్ షరీఫ్,నల్లగొండ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ రహీమ్,హై కోర్టు న్యాయవాది సయ్యద్ యమీన్ పాషా,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్, పుర్లకుంట సయ్యద్ జానీ,షేక్ ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమం, భూ సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వ ముఖ్య లక్ష్యం


- సామాన్యులకు,ప్రజలకు అందుబాటులో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం 2025
- మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్
- నూతన చట్టం ప్రకారం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం
- జిల్లా కలెక్టర్అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి - చట్టం 25, అవగాహన సదస్సు మంగళవారం భూపతిపేట గ్రామ రైతువేదిక లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి వినిపించి రైతులకు భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం - 2025 పై అవహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం అని దాని ప్రకారం దరఖాస్తు చేసుకున్న భూ సమస్యలు కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు, గతంలో భూ విషయాలు, సమస్యలు పరిష్కారం తమ పరిధిలో లేక అనేక ఇబ్బందులు ఏర్పడేవన్నారు. ఇప్పుడు సామాన్య ప్రజలకు, రైతులకు అందుబాటులో భూ సమస్యలు పరిష్కారం కోసం ప్రతి ఒక్కరికి గ్రామ అధికారి నుండి కలెక్టర్ స్థాయి వరకు వివిధ సమయాలు కేటాయించడం జరిగిందని ఆ సమయాలలో దరఖాస్తు రైతు రైతు యొక్క క్షేత్రస్థాయి పరిశీలన చేసి తగు న్యాయం చేయడానికి ఈ చట్టం చాలా ఉపయోగపడుతుందని అన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం, సేవలు, అందించడం జరుగుతుందని, హక్కుల రిజిస్టర్ నిర్వహణ ప్రకారం, రైతు యొక్క ఆధార్ లింకు ద్వారా భూధార్ నెంబర్ కేటాయించడం జరుగుతుందని, రైతు యొక్క భూమి సర్వే చేసి మ్యాపులు ఫిక్స్ చేయడం జరుగుతుందని తెలిపారు. అందుకోసం ప్రభుత్వం గ్రామ పాలన అధికారి, సర్వేయర్లను నియమించడం జరుగుతుందని తెలిపారు. తద్వారా క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి భూ సమస్యలు రాకుండా ఉంటాయని ఆయన తెలిపారు. మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, మాట్లాడుతూ గత ధరణి పోర్టల్ ద్వారా తాను కూడా స్వయంగా నష్టపోయానని, మన ప్రభుత్వం సామాన్య రైతులకు, ప్రజలకు న్యాయం జరిగే విధంగా ఉండేందుకు గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ భూభారతి నూతన రెవెన్యూ చట్టం ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు తద్వారా ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు.గూడూరు మండల పరిధిలోని సీతానాగారం భూ సమస్యల పరిష్కారం నిమిత్తం అవసరమైతే ముఖ్యమంత్రి గారితో స్వయంగా మాట్లాడతానని ఈ నూతన చట్టం ద్వారా వారికి పక్కాగా న్యాయం జరుగుతుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతులు మహిళలకు యువతకు అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందన్నారు. ధరణి సమయంలో రెవెన్యూ అధికారులు సామాన్య ప్రజలకు రైతులకు న్యాయం చేయలేక పోయారని ప్రస్తుతం ప్రవేశపెట్టిన ఈ చట్టం ద్వారా అప్పీళ్లు, దరఖాస్తుల స్థితిగతులు వేగంగా సేవలు అందుతాయన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి గత ధరణి, ప్రస్తుత భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం - 2025 ల వ్యత్యాసం, సేవలపై క్లుప్తంగా రైతులకు వివరించారు.రైతు ఆకుల రమేష్ అడిగిన ప్రశ్నలకు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ సమాధానం చెప్పి భూభారతి చట్టం ద్వారా సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారిని విజయ నిర్మల, ఏడిఏ శ్రీనివాస్, స్థానిక తహసిల్దార్ చంద్రశేఖర్, ఎంపిడిఓ వీరస్వామి, సంబంధిత అధికారులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాల నియంత్రణకు పటిష్ట చర్యలు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో నకిలీ విత్తనాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ పటిష్ట చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లాలోని కన్నెపల్లి ఎస్ఐ గంగారం తెలిపారు. మంగళవారం కన్నెపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో నకిలీ విత్తనాలు కలవనే విశ్వసనీయ సమాచారం మేరకు వెంకటాపూర్ గ్రామంలోని పలువురు అనుమానిత ఇండ్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ గంగారం మాట్లాడుతూ, నకిలీ విత్తనాలు వాడటం వల్ల భూమి సారవంతం కోల్పోయి, రానున్న రోజుల్లో పంట దిగుబడి తగ్గుతుందని తెలిపారు. దీని ప్రభావం పర్యావరణం పై చూపే అవకాశం సైతం కలదన్నారు. ఈ గ్లైపోసిట్ నకిలీ విత్తనాలు వాడటం వల్ల రైతులకు చర్మ సంబంధిత వ్యాధులు సైతం వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మడం గాని, కొనడం గాని చేయకూడదని, ఆ విధంగా గ్రామంలో ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే, పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలలో మెరుగైన ఫలితాలు

### జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె అంజయ్య

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రభుత్వం నేడు విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో జిల్లా మెరుగైన ఫలితాలు సాధించిందని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె అంజయ్య మంగళవారం ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో జనరల్ 54.48 శాతంతో 26వ ర్యాంకు, ఒకేషనల్ 61.68 శాతంతో 14వ ర్యాంకు, ద్వితీయ సంవత్సరంలో జనరల్ 67.85 శాతంతో 21వ ర్యాంకు, ఒకేషనల్ 77.13 శాతంతో 9వ ర్యాంకు సాధించడం జరిగిందని తెలిపారు.


## ఘనంగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలో మంగళవారం ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ 6వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్, ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్ లు మాట్లాడుతూ, నేటి యువత చెడు మార్గంలో వెళ్తున్న తరుణంలో ఆ మార్గాన్ని ఎంచుకోకుండా, ప్రజలకు సేవ చేయాలనే మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. గత ఐదు సంవత్సరాలుగా తమకు సహకరించి, తమ ముందుండి, అన్ని విధాలుగా సహకరించిన వారందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. గత ఆరు సంవత్సరాల క్రితం ఇద్దరు వ్యక్తులతో మొదలై, నేడు వందలాది మందితో సొసైటీ ముందుకు సాగుతుందన్నారు. ఈ సందర్భంగా గత ఆరు సంవత్సరాలుగా సొసైటీ ఆధ్వర్యంలో చేసిన సేవా కార్యక్రమాలను వివరించారు. భవిష్యత్తులోనూ అందరి సహాయ సహకారాలు ఇదేవిధంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి తమ వంతుగా మంచి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ జిల్లా అధ్యక్షుడు నందిపాట రాజ్ కుమార్, జిల్లా కార్యదర్శి గాండ్ల సంజీవ్, మండల అధ్యక్షుడు సకినాల శంకర్, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు ఓరం కవిరాజ్, సభ్యులు దాడి రాజు, అబీద్, కిరణ్, చరణ్, చింటూ, అజయ్, సుందర్ లు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని వివరించాలి





### రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

భూ సమస్యల పరిష్కారం, రైతుల సంక్షేమం దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపరిచిన హక్కులు, అంశాలను ప్రతి రైతుకు వివరించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ తో అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, గృహ నిర్మాణశాఖ అధికారులతో భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో పైలట్ మండలాలలో రెవెన్యూ సదస్సులు, అవగాహన సదస్సుల నిర్వహణ, పైలెట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు, మిగతా గ్రామాలలో అర్హుల జాబితా రూపకల్పన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం అమలులో భాగంగా రాష్ట్రంలో మొదటగా నారాయణపేట, ఖమ్మం, కామారెడ్డి, ములుగు జిల్లాలలో జిల్లాకు ఒకటి చొప్పున నాలుగు మండలాలను ఎంపిక చేయడం జరిగిందని, ఆయా మండలాలలోని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, అంశాల వారీగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, అందులో ఫపరిష్కరించడానికి వీలు ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఇతర జిల్లాలలో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం లోని అంశాలపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించి, చట్టంలో పొందుపరిచిన హక్కులు, అంశాలను వివరించాలని సూచించారు. ఏప్రిల్ 30 వరకు అవగాహన సదస్సులు పూర్తి చేయాలని ఆదేశించారు. పైలెట్ గ్రామాలలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, మిగతా గ్రామాలలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రతిపాదించిన జాబితాను గెజిటెడ్ అధికారులతో మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపాలని, జాబితాలో అర్హుల వివరాలు మాత్రమే ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం లోని హక్కులు, జిల్లాలోని మండలాలలో అవగాహన సదస్సులు నిర్వహించేందుకు కార్యచరణ రూపొందించి, ఆ ప్రకారంగా అవగాహన సదస్సులు నిర్వహించి రైతులకు వివరించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలలో అవగాహన సదస్సులు నిర్వహించి రైతులకు చట్టంలోని అంశాలు, హక్కులు వివరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఏప్రిల్ 30లోగా అవగాహన సదస్సుల ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో పైలెట్ గ్రామాలలో ఎంపికైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, అర్హులైన లబ్దిదారులు ఇంటి నిర్మాణ పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, మిగతా గ్రామాలలో అర్హులైన వారి జాబితా రూపకల్పనకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, హౌసింగ్ పిడి బన్సీలాల్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకే పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

- ప్రజల రక్షణ, భద్రత పోలీసుల బాధ్యత మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

నేరాలను నియంత్రించేందుకే పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి తెలిపారు. రామగుండం కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్ డిఐజి, మంచిర్యాల ఏసిపి ఏ భాస్కర్ ఐపీఎస్, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ ల ఆదేశాల మేరకు మంగళవారం జిల్లాలోని కాసీపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని కోమటి చేను గ్రామంలో పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల రక్షణ, భద్రత పోలీసుల బాధ్యత అని, సమీపంలో ఎవరైనా కొత్త వ్యక్తులు నివాసం ఉన్న, సంచరించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు ముఖ్యంగా గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసలుగా మారి, తమ జీవితాలను పాడు చేసుకోకూడదని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడకూడదన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని లేదా డయల్ 100 కాల్ చేయాలని సూచించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు అధికమయ్యాయని మోసగాళ్ల ఫోన్ కాల్స్, సందేశాలు, వాట్సప్ లింకులు, కాల్స్ ల పట్ల అప్రమత్తంగా ఉండి,స్పందించకూడదని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని,డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, వాహనం నడపాలని సూచించారు. గ్రామంలో మరింత రక్షణ కొరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాలు ఏర్పాటుకు పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతాపరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. సైబర్ నేరాలు, బాల కార్మిక వ్యవస్థ, ఫోక్సో కేసుల నమోదు, శిక్షలు, రోడ్డు ప్రమాదల నివారణ, ఆత్మహత్యలు, లైంగిక వేధింపులు, మూఢనమ్మకాలు, గంజాయి వంటి సమాజాన్ని పట్టి పీడిస్తున్న దురాచారాలపై అదేవిధంగా వివిధ చట్టాలపై ప్రజలను చైతన్యం చేస్తూ, షీ టీం, డయల్ 100 గురించి అవగాహన కల్పించారు. ఎవరైనా నిషేధిత గంజాయిని విక్రయించిన, రవాణా చేసిన తమకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈసందర్భంగా సరైన ధృవపత్రాలు, నెంబర్ ప్లేట్లు లేని 26 ద్విచక్ర వాహనాలు, నాలుగు ఆటోలను గుర్తించి, వాటికి అక్కడికక్కడే జరిమానా వేసి, సరి చేయడం జరిగిందని, అదేవిధంగా రెండు నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోని, సీజ్ చేయడం జరిగిందన్నారు. కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న తనిఖీలో గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న దుర్గం సూర్యప్రకాష్, రాంటెంకి అర్జున్ లపై ఎక్సైజ్ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసీపేట ఎస్ఐ వి ప్రవీణ్ కుమార్, మందమర్రి ఎస్ఐ ఎస్ రాజశేఖర్, రామకృష్ణాపూర్ ఎస్ఐ జి రాజశేఖర్, దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన సాయి సందీపని ఒకేషనల్ కళాశాల

### విద్యార్థిని అభినందిస్తున్న కళాశాల కరస్పాండెంట్ రాచకొండ రామచంద్రయ్య



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

ఇంటర్ ఫలితాలలో స్థానిక మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో గల సాయి సందీపని ఒకేషనల్ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలను సాధించారు. ఎంఎల్టి సెకండ్ ఇయర్ విభాగం నందు చింతల రమ్య 921 మరియు ఎం పి హెచ్ డబ్ల్యు ఎఫ్ సెకండ్ ఇయర్ విభాగం మూడు నందిని 906 ఈటి సెకండ్ ఇయర్ విభాగం సిహెచ్ సంతోష్ 906 మరియు ఎం పి హెచ్ డబ్ల్యు ప్రథమ సంవత్సరం బాదావత్ నిర్మల 454 ఎం ఎల్ టి ప్రథమ సంవత్సరం లో 459 ఈటి ప్రథమ సంవత్సరం లో నేతావత్ తిరుమల 456 మరియు ఎం.ప్రియాంక 447 వొర సంతోష్ 430 జి. మహేష్ 416 ఎస్.ఉమారాణి 871 ఎల్ అబిలాల్ 859 డి.అశోక్ 822 మార్కులు సాధించారని కళాశాల కరస్పాండెంట్ రాచకొండ రామచంద్రయ్య ఇన్చార్జి ప్రిన్సిపల్ నిరుడు ఉప్పలయ్య అధ్యాపకులు కారంపూడి సత్య నారాయణ జి శ్రీలత జి హిమబిందు, ఎన్.దేవేందర్‌లు మంచి మార్కులు సంపాదించిన విద్యా ర్థులకు అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు కళాశాలలో జిల్లాస్థాయి ర్యాంకులు సాధించినందుకు విద్యార్థుల తల్లి దండ్రులకు, కళాశాల పోషకులకు యాజమాన్యం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

TIMES OF VARTHA (23-04-2025)MA_times of varha main (13-2).qxd 4/23/2025 6:32 AM Page 3



# బొగ్గు గనుల వేలంలో పాల్గొనవద్దు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఉనికికే ప్రమాదంగా మారిన బొగ్గు గనుల వేలంలో పాల్గొనవద్దని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికేఎస్) నాయకులు డిమాండ్ చేశారు. టీబీజీకేఎస్ దశలవారి పోరాటంలో భాగంగా యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఏరియాలోని కేకే 5 గని, కాసీపేట 1 గనిపై ఆందోళన నిర్వహించి, పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సింగరేణి అధికారులకు అందజేశారు. కేకే 5 గనిపై నిర్వహించిన కార్యక్రమానికి యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, కాసీపేట 1 గనిపై నిర్వహించిన కార్య క్రమానికి యూనియన్ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు బెల్లం అశోక్ లు హాజరై, కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి పరిరక్షణ, నూతన గనుల ఏర్పాటు, సంక్షేమ చర్యలు తదితర వాటిని విస్తృత పరచాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో నూతన గనులు ఏర్పాటు చేయాలని, మెడికల్ రిఫరల్ విధానాన్ని



సులభతరం చేసి, కార్మికులకు అనువైన మెడికల్ విధానాన్ని అమలు చేయాలన్నారు. రామగుండం, కొత్తగూడెం, బెల్లంపల్లి రీజియన్ లో కార్మికుల కుటుంబాలకు రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఓ రాజశేఖర్, వీరారెడ్డి, సారయ్య, మధు సూదన్ రెడ్డి, రవి యాదవ్, బొడ్డు మల్లేష్, కొప్పుశెట్టి శ్రీనివాస్, రాజేష్ నాయక్, శివ నాయక్, వేణు యాదవ్,



సీతారాం నాయక్, సాయి, పూలు సంపత్, సొల్లంగి శ్రీనివాస్, బైరి శంకర్, అఫ్జలూద్దీన్, దొమ్మటి రమేష్, సతీష్ వర్మ, బెల్లం అరుణ్, సంగి రవి, శివ, రవి నాయక్, బోగిని రవీందర్, బండారు రమేష్, మున్ని శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## నేడు భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సు

### మండల తహశీల్దార్ సతీష్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపరిచిన అంశాలను రైతులు తెలుసుకోవాలని మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్ మంగళవారం పట్టణంలో సూచించారు. బుధవారం మండలంలోని సండ్రోన్ పల్లి గ్రామం వద్ద గల రైతు వేదికలో భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ హాజరవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం తో భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని, భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మండలంలోని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, అవగాహన సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

## ఇంటర్ ఫలితాలలో ప్రభుత్వ ఆదర్శ పాఠశాల విద్యార్థుల సత్తా

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాల్లో పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాల విద్యార్థులు మరోసారి మంచి ఫలితాలు సాధించి, సత్తా చాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సారా తస్నీమ్ మాట్లాడుతూ, పాఠశాల నుండి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 83 శాతం ఉత్తీర్ణత శాతం సాధించామని,ద్వితీయ సంవత్సరంలో 94.2 శాతం ఉత్తీర్ణత శాతం సాధించామని తెలిపారు.పాఠశాల నుండి ద్వితీయ సంవత్సరం ఎంపిసి లో జి అనూష 987/1000 మార్కులు, బైపిసి లో పి వైశాలి 986/1000 మార్కులు, సీఈసీ లో ప్రతిమ దేవి 932/1000 మార్కులు సాధించి మొదటి స్థానం సాధించాలని తెలిపారు అదే విధంగా. మొదటి సంవత్సరం ఎంపీసీ లో జి వర్షిణి 460/470 మార్కులు, బైపిసి లో పి హాసిని 414/440 మార్కులు, సీఈసీ లో బి శ్రీనిధి 461/500 మార్కులు సాధించి, ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఇంతకైనా మెరుగైన ఫలితాలు సాధించడం కోసం ఇంకా కృషి చేస్తామని తెలిపారు.

## నాయిని కన్నయ్య కుటుంబానికి ఆదుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని వేమనపల్లి మండలం మంగంపల్లి గ్రామంలో పెత్తందార్ల ఆగడాలకు బలైపోయిన నాయిని కన్నయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని చెయ్యలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గోమాస ప్రకాష్ డిమాండ్ చేశారు. ఈమేరకు డిమాండ్ చేస్తూ మంగళవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఫ్లకార్లతో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ, పెత్తందారుల దౌర్జన్యాల ఆగడాలను అరికట్టడంలో ప్రభుత్వాలు,అధికార యంత్రాంగం పూర్తిగా విఫలం అయిందని ఆరోపించారు. దీంతో అమాయక ఆదివాసీలు,దళితులు,పేదలు అన్యాయాలకు గురౌతున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. చెన్నూరు, కోటపల్లి,వేమనపల్లి మండలాల్లో పెత్తందార్ల ఆగడాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని, పేదల జీవితాలతో చలగాటమాడుతున్నారని ఆరోపించారు. చనిపోయిన నాయిని కన్నయ్య కుటుంబాన్ని నేటి వరకు స్థానిక బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ ఎందుకు పరామర్శించలేదని, పెత్తందారులకు భయపడే ఈసంఘటనపై నోరు మెదపడం లేదా అని ప్రశ్నించారు. కన్నయ్య కుటుంబానికి ఐదెకరాల భూమి, ఇందిరమ్మ ఇల్లు,ఇంట్లో ఒక ఉద్యోగం,50 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, అదేవిధంగా అక్రమంగా పట్టా చేసుకున్న భూమిని తిరిగి పట్టా చేసి, ఆ కుటుంబానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దూర్కే మోహన్,




డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రేంకుమార్, టిఆర్వీఎస్ జిల్లా కార్యదర్శి పాయిరాల రాములు, మెడికల్ రిప్స్ అధ్యక్ష కార్యదర్శులు పి కుమార్, సంతోష్, నాయకులు వెంకటేష్ గౌడ్, రామకృష్ణ, రాజశేఖర్, రమేష్ గౌడ్ లు పాల్గొన్నారు.

## గర్భిణి స్త్రీలకు శ్రీమంతాలు..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ గల్స్ హైస్కూల్ లో మంగళవారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీడీపీవో పద్మా పిల్లలకు అందించాల్సిన పౌష్టికాహారం గురించి వివరించారు.గర్భిణీ స్త్రీలలో రక్తహీనత రాకుండా ఉండాలంటే తాజా కూరగాయలు,పండ్లు ఆకుకూరలు,చిరు ధాన్యాలు, పాలు సమృద్ధిగా తీసుకోవాలని సూచించారు.గర్భిణీ మహిళలకు శ్రీమంతాలు,అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు.ప్రతి ఒక్కరు కూడా ఆకుకూరలు చిరు ధాన్యాలను వాడడం వల్ల ఆరోగ్యంగా ఉండొచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఆసియా, రాధిక ,డాక్టర్ విజయభాస్కర్ ,షీ టీం కానిస్టేబుల్ విజయ్, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ ఏరియాలో ఎకో టూరిజం

### ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్ చంద్రశేఖర్ రెడ్డి వెల్లడి

### కలెక్టర్ తో కలిసి అధికారులతో సమీక్ష



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ వరప్రదాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ నిలిచే ప్రాంతాలను ఎకో టూరిజం ప్రదేశాలుగా తీర్చిదిద్దుతామని ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్ చంద్రశేఖర్ రెడ్డి వెల్లడించారు. ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ నిలిచే నందిపేట మండలం ఉమ్మెడ, జలాల్పూర్ ప్రాంతాలను క్షేత్రస్థాయిలో సందర్శించేందుకు ఎకో టూరిజం డైరెక్టర్ రంజిత్ నాయక్ తో కలిసి సీసీఎఫ్ చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం నిజామాబాద్ పర్యటనకు విచ్చేశారు. ఈ సందర్భంగా ముందుగా ఆయన జిల్లా అటవీ శాఖ అధికారి కార్యాలయంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి అటవీ, రెవెన్యూ, నీటి పారుదల తదితర శాఖల అధికారులతో సమీక్ష జరిపారు. ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ ఏరియాలో ఎకో టూరిజం అభివృద్ధి కోసం అనువైన పరిస్థితుల గురించి కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.., సమగ్ర వివరాలతో నివేదికలు సమర్పిస్తే, తక్షణమే మంజూరీ తెలుపుతూ నిధులు కేటాయిస్తామని అన్నారు. రాష్ట్రంలోని అనువైన ప్రాంతాలను పర్యావరణహితంతో కూడిన పర్యాటక ప్రదేశాలుగా అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించడమే లక్ష్యంగా పని చేయాలని అధికారులకు సూచించారు. ఎకో టూరిజం అభివృద్ధి చర్యలలో భాగంగా 25 సఫారీ వాహనాలను కొనుగోలు చేశామన్నారు. ఎకో టూరిజం అభివృద్ధితో ప్రజలకు కూడా ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. నందిపేటలో ఎకో టూరిజం అభివృద్ధి పనులలో భాగంగా సఫారీ వాహనాల కొనుగోలు, వాచ్ టవర్, పార్కింగ్ ప్రదేశం, రెస్టారెంట్లను మొదటగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తామని అన్నారు. ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ ఏరియాలు అయిన ఉమ్మెడలో 1.20 ఎకరాలు, జలాల్పూర్ లో 3 ఎకరాలలో ఎకో టూరిజం అభివృద్ధి చేస్తామన్నారు. ఉమ్మెడ నుంచి బాసర వరకు బోటింగ్ ప్రణాళికను కూడా సిద్ధం చేస్తామని అన్నారు. అలాగే ఉమ్మెడ నుంచి గాదెపల్లి వరకు - 20 కి.మీ, గాదెపల్లి నుంచి జలాల్పూర్ వరకు - 16 కి మీ సఫారీ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వివరించారు. 3 రోజులలో సమగ్ర ప్రణాళికలు, కావల్సిన నిధుల వివరాలతో నివేదిక సమర్పిస్తే వెంటనే బడ్జెట్ విడుదల చేస్తామన్నారు. ఈ సమీక్షలో జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా, ఆర్డీఓ రాజాగౌడ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారం

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

భూ భారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. మంగళవారం ముప్కాల్ మండల కేంద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.., భూ భారతి చట్టం 14 ఏప్రిల్ 2025న ప్రారంభించడం జరిగిందని తెలిపారు. చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ధరణి స్థానంలో కొత్తగా భూభారతి (భూమి హక్కుల చట్టం) తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని సూచించారు. 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామా ద్వారా కొనుగోలు చేసి, గడచిన 12 ఏండ్లుగా అనుభవంలో ఉంటూ 12.10.2020 నుంచి 10.11.2020 మధ్య కాలంలో క్రమబద్ధీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓలు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. అట్టి వాటిని రికార్డు లలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ, పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీచేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు.భూదార్ కార్డుల జారీ, రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ చట్టంలో ఏమైనా అభ్యంతరాలు, అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవచ్చని అన్నారు. సాదా బైనామాలు, వారసత్వంగా వచ్చిన భూములపై 30 రోజుల్లోగా విచారణ చేయడం జరుగుతుందని, ఒకవేళ అట్టి గడువులోగా విచారణ చేయని పక్షంలో రిజిస్ట్రేషన్ అయినట్లుగా భావించవచ్చని తెలిపారు. ప్రజలు ఈ చట్టం పై అవగాహన ఏర్పర్చుకోవాలని, వారికి ఉన్న భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం మే మొదటి వారం నుంచి గ్రామాలలో సదస్సులు నిర్వహించేందుకు వచ్చే అధికారులకు అర్జీలు సమర్పించవచ్చని సూచించారు. కాగా, అంతకుముందు మెండోరా మండల కేంద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ పాల్గొని రైతులకు భుభారతి చట్టంలోని కీలక అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సదస్సులలో రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ఆర్మూర్ ఆర్డీఓ రాజా గౌడ్, స్పెషల్ ఆఫీసర్ స్రవంతి, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## క్రీడల్లో పాల్గొనడంతో మానసిక, శారీరిక ఉత్సాహాన్ని పొందవచ్చు

### అసోసియేషన్ జాతీయ నాయకుడు బోస్ బాబు

### ఘనంగా ఏఐబి ఈఏ ఫౌండేషన్ డే



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

బ్యాంకు ఉద్యోగులంతా ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా ఏఐబి ఈఏ క్రీడా పోటీల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని, ప్రతి బ్యాంకు ఉద్యోగి విధుల్లో నిమగ్నమై దేశ అభివృద్ధి కోసమే పాటుపడే బ్యాంక్ ఉద్యోగస్తులు ఈ విధంగా క్రీడ పోటీలలో పాల్గొనడం శారీరక, మానసిక ఉత్సాహాన్ని కలిగిస్తుందని బ్యాంక్ అసోసియేషన్ జాతీయ నాయకుడు బోస్ బాబు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన ముందుగా బ్యాంక్ కార్యాలయంలో ఉద్యోగస్తుల సంఘాల జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోని బ్యాంక్ ఉద్యోగస్తులు తమ సమస్యలను పరిష్కారం పోరాటం చేస్తూనే దేశం ఆర్థికంగా ఎదగడానికి ఎంతో కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ సంఘం స్థాపించి 80వ వసంతంలో అడు గేస్తున్న సందర్భంగా క్రీడల ఉత్సవాలను జరుపుకోవడానికి అన్ని బ్యాంక్ ఉద్యోగస్తులు ఏకతాటిపైకొచ్చి పాల్గొనడం చాలా గొప్ప విషయమని ఆయన అన్నారు. రాబోయే రోజులలో ఒకవైపు ట్యాంకుల అభివృద్ధి తో పాటు బ్యాంకులలో ఉన్న ఉద్యోగస్తుల సమస్యలు పరిష్కరించుకునేందుకు జాతీయ స్థాయిలో సమస్యలను తీసుకెళ్లి తమకు రావాల్సిన హక్కులను సాధించుకొని తీరుతామని ఆయన అన్నారు. ఈ 80వ క్రీడా ఉత్సవాలలో షటిల్, వాలీబాల్, క్యారం, చెస్, బ్యాట్మెంటల్, టేబుల్ టెన్నిస్, 100 మీటర్ల రన్నింగ్ తో పాటు వివిధ క్రీడలను నిర్వహించినట్లు నిజామాబాద్ జిల్లా బ్యాంక్ ఉద్యోగుల సమన్వయ సంఘం సెక్రటరీ మనోజ్ కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ వెంకటేష్, ఆదిత్య, కుమార్, ఉదయ్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మహిళా నాయకురాలు శృతి, స్వరూప, శైలజ, దీపిక, శృతి, అఖిల, సంధ్య, నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జిని కలిసిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



నిజామాబాద్ జిల్లాకు నూతనంగా వచ్చిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీ.వీ.ఎన్. భరతలక్ష్మిని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కోర్టు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన పువ్వుల మొక్కను అందజేసి జిల్లా జడ్జిని స్వాగతిస్తూ అభినందించారు.

## చిన్నపిల్లల్లో దృష్టిలోపాలను గుర్తించే కార్యక్రమం

టైమ్స్ అఫ్ వార్త -గాంధారి



గాంధారి మండలం లోని సోమ్లా నాయక్ తండాలో మంగళవారం రోజు అంగన్వాడి కేంద్రంలో ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఆప్తాల్మిక్ ఆఫీసర్ హరికిషన్ ఆర్బిఎస్కే మెడికల్ ఆఫీసర్ గౌతమి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పిల్లల్లో దృష్టిలోపాలను గుర్తించే కార్యక్రమంలో భాగంగా చిన్న పిల్లల్లో కంటి చూపు సమస్యలు ఉన్న వారిని సరోజిని దేవి కంటి ఆసుపత్రికి సిఫారసు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మాసిస్ట్ ఎల్లేశం,ఏఎన్ఎం జయసుధ,అంగన్వాడి టీచర్ తదితరులు పాల్గొన్నారు..

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
23-04-2025



# విద్యార్థులది కల్తీ లేని కవిత్వం

**ప్రముఖ కవి, ఇసిత్రం ఫేమ్ పంచ రెడ్డి లక్ష్మణ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



అడవులలో స్వచ్ఛమైన ప్రాణవాయువు దొరికినట్టే సారంగాపూర్ విద్యార్థి కవి సమ్మేళనంలో కల్తీ లేని కవిత్వం దొరికిందని, ఇది స్వచ్ఛమైన, విలువైన కవిత్వమని ప్రముఖ కవి, ఇసిత్రం ఫేమ్ పంచ రెడ్డి లక్ష్మణ్ అని అభినందించారు. ఏ భావాలకు ఏ వాదాలకు తలోగ్గని చిన్నారులు రాసిన కవిత్వం చాలా విలువైనదని ఆయన అన్నారు. మంగళవారం సారంగపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన విద్యార్థి కవి సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కవిత్వంలో పదాల కూర్పు ఎంత అవసరమో, భావస్ఫోరకంగా కవితలను చదవడం అంతే అవసరమని విద్యార్థులు ఈ రెండు నైపుణ్యాలను సాధించారని ఆయన అభినందించారు. తెలంగాణ ఉద్యమాన్ని నడిపించింది కవిత్వమేనని, తెలంగాణ రాష్ట్ర సాధనకు ఇక్కడి భాష పై ఆనాటి పాలకులు చూపించిన వివక్ష ఒక కారణమని, ఇప్పుడు తెలంగాణ భాషలో విరివిగా కవిత్వం రాయడానికి అవకాశాలు ఉన్నాయని ఆయన వివరించారు. అమ్మానాన్నలు, ప్రకృతి, ఉపాధ్యాయులు, చెరువు, మా ఊరు, చిట్టి కవితలు ఇలా విద్యార్థులు వైవిధ్య భరితమైన కవిత్వాన్ని సృజించడం గొప్ప విషయమని అందుకు కారకులైన తెలుగు ఉపాధ్యాయులు ఘనపురం దేవేందర్, గంగాధర్ అభినందనీయులని ఆయన అన్నారు. ఈ బాల కవి సమ్మేళనం చూశాక నిజామాబాద్ కవిత్వానికి భవిష్యత్తులో తిరుగు లేదన్న నమ్మకం కలిగిందన్నారు. 33 మంది విద్యార్థులు ముచ్చటైన కవిత్వంతో అలరించారని అభినందించారు. కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి ఎం. సేవుల మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సృజనాత్మక కార్యక్రమాలు చాలా ఉంటాయని ప్రత్యక్షంగా చూస్తున్న సారంగాపూర్ గ్రామస్తులు తమ ఊర్లోని పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. విద్యార్థి కవి సమ్మేళనం వినోదాత్మకంగా విజ్ఞానాత్మకంగా సాగిందా ప్రశంసించారు. అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు డాక్టర్ సల్ల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులందరూ ఉన్నత విజ్ఞానంతో, సదాశయాలతో పనిచేస్తున్నామని అందుకు ఈ విద్యార్థి కవి సమ్మేళనం ఒక సంకేతమని తెలిపారు. పిల్లలకు అవకాశాలు ఇస్తే అంబరాన్ని తాకుతారని, కవిత్వాన్ని సృజిస్తారని నిరూపితమైందన్నారు. సమావేశంలో ప్రత్యేకతగా పాల్గొన్న ప్రముఖ మిమిక్రీ కళాకారుడు బాదరవేణి రాజ్ కుమార్ మాట్లాడుతూ ఎంత అభ్యాసం చేస్తే అంత కళల్లో రాటుదేలుతామని, కవిత్వంలో అధ్యయనం అభ్యసనం కీలకమని అన్నారు. తన మిమిక్రీ ప్రదర్శనతో సభను ఉర్రూతలూగించారు గ్రామ పెద్దలు, పాఠశాల శ్రేయోభిలాషి హనుమంతు మాట్లాడుతూ తమ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థుల అభివృద్ధి పట్ల కృతనిశ్చయంతో ఉన్నారని, ఊరి ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తే బహుముఖ ప్రగతిని సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమ సంచాలకులు ప్రముఖ కవి ఘనపురం దేవేందర్ మాట్లాడుతూ విద్యార్థులకు అక్షరాలపై ప్రేమ కలిగించడం, వినోదానికి విజ్ఞానానికి ఉపయోగపడే భాషపై మమకారాన్ని పెంచడం ద్వారా విద్యార్థులలోని సృజనాత్మకతను ముఖ్యంగా కవిత్వం వంటి లలిత కళల వైపు మళ్ళించగలమని అన్నారు. కవిత్వం సమాజాన్ని నీతి వైపు నిజాయితీ వైపు నడిపిస్తుందని, సత్యం యొక్క విలువ వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డాక్టర్ ఎస్. గంగాధర్, గోపాల్, రాధాకృష్ణ, జావిద్, కృష్ణంరాజు, లలితా, స్వరూప, అనిత, సుజాత, విద్యాసాగర్, శ్రీలత, గ్రామ ప్రముఖులు యాదేశ్, సురేశ్, మహేశ్, వెంకటేశ్, రవి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థి కవి సమ్మేళనంలో 33 మంది విద్యార్థులకమే కవిత గానం చేశారు. కార్యక్రమానికి ఆరవ తరగతి విద్యార్థిని దీపిక వ్యాఖ్యానం, అశ్విత, తిరుమల ప్రదర్శించిన స్వాగత నృత్యం ఆహుతులను ఆకట్టుకున్నాయి. కవితా పఠనం చేసిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందజేశారు.

## ఇందూర్ ఎంబిఏ కళాశాలలో జాబ్ మేళా

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్





బోధన్ పట్టణం లోని ఇందూర్ ఎంబిఏ కళాశాల లో మంగళవారం జాబ్ మేళా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మదన్ మోహన్ పర్యవేక్షణలో జాబ్ మేళా నిర్వహించినట్లు ఇందూర్ స్కూల్ కరస్పండెంట్ కిషోర్ తెలిపారు. ఎక్సిస్ బ్యాంకు, హెచ్ డిఎఫ్సి బ్యాంకు అధికారులు జాబ్ మేళా లో ఉద్యోగాల కోసం అభ్యర్థులను ఎంపిక చేశారు. వివిధ కళాశాలలకు చెందిన 200మంది విద్యార్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిరోధక అంశం పోస్టర్లను ఆవిష్కరించిన మహేష్ గౌడ్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా బాల్యవివాహాల నిరోధక అంశం పోస్టర్లను ఆవిష్కరించారు. సాధన సంస్థ సిబ్బంది ఆధ్వర్యంలో నిజా మాబాద్ పట్టణంలో పీసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. బాల్య వివాహాలు నిరోధక అంశానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సాధన కోఆర్డినేటర్ మధుసూదన్, అమ్మ నగర్ హౌస్ హోల్డర్ ఫామిలీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ఎండల కిషన్, పుప్పాల రవి, సూరి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ యూనివర్సిటీ యాన్యువల్ డే ప్రోగ్రాంలో శ్రీనివాస్ రెడ్డి

**ఘనస్వాగతం పలికి సన్మానించిన కబడ్డీ కోచ్ ప్రశాంత్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లాలోని డిచ్పల్లిలో గల తెలంగాణ యూనివర్సిటీలో జరిగిన యాన్యువల్ డే కార్యక్రమానికి పూర్వ అంతర్జాతీయ స్థాయి కబడ్డీ క్రీడాకారుడు, భారత్ జట్టు కబడ్డీ కోచ్, ప్రో కబడ్డీలో వివిధ జట్లకు కోచ్ గా బాధ్యతలు నిర్వహించిన శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సందర్భంగా జిల్లా యువజన క్రీడల శాఖ కబడ్డీ కోచ్ మీసాల ప్రశాంత్ కుమార్, తెలంగాణ యూనివర్సిటీ వైస్ చాన్సులర్ యాదగిరితో మర్యాద పూర్వకంగా కలిశారు. అదేవిధంగా శాలువాతో సత్కరించి ఫ్లవర్ బొకే అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.

## విద్య శాఖ మండల వనరుల కేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ధన్ పాల్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలోని గౌతమ్ నగర్ ఓల్డ్ స్నేహ సొసైటీ పక్కన విద్య సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్మించనున్న మండల వనరుల కేంద్ర భవన నిర్మాణం కోసం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ధన్పాల్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతు నిజామాబాదు నార్త్ విద్య శాఖ మండల వనరుల కేంద్ర భవన నిర్మాణం పనులు అంచనా విలువ రూ.40.70 లక్షల వ్యయంతో పనుల ప్రారంభనికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. భవన నిర్మాణ పనులు నాణ్యతో త్వరతగతిన పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్ కు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో రాబోయే విద్య సంవత్సరానికి విద్యార్థుల సంఖ్య పెరిగేలా తల్లి తండ్రుల్లో అవగాహన తీసుకురావాలని జిల్లా విద్య అధికారికి సూచించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు విద్య శాఖ అధికారులు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్, ఎంఈఓ వెంకట నారాయణ, ఏ ఈ ఉదయ్ కిరణ్, కాంట్రాక్టర్ యాదగిరీ, అధికారులు ఉపాధ్యాయులు, బీజేపీ నాయకులు, మాయావర్ సాయి రామ్, రంజిత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలి






**కలెక్టర్లతో వీ.సీలో మంత్రి పొంగులేటి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి చట్టం అమలుపై కలెక్టర్లు మరింత ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తో కలిసి ఆయన కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలు చేస్తున్న నాలుగు మండలాల్లోని 56 రెవెన్యూ గ్రామాలకు గాను 16 గ్రామాల్లో ఈనెల 17వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని, ఇప్పటివరకు ఈసదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించి మొత్తం 5,905 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ నెల 30వ తేదీలోగా పైలట్ మండలాల్లో రెవెన్యూ సదస్సులను పూర్తి చేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ నాలుగు పైలట్ మండలాల్లో వచ్చిన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని మే మొదటి వారంలో హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లోని ఒక్కో మండలాన్ని పైలట్ మండలంగా తీసుకొని 28 మండలాల్లో భూభారతి చట్టాన్ని అమలు చేస్తామని తెలిపారు. దీనికిముందు ఆ నాలుగు మండలాల్లోని తహశీల్దార్ నేతృత్వంలోని అధికారుల బృందం, ఈ 28 మండలాల్లోని తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, మరో ఇద్దరు అధికారులకు భూభారతి చట్టంపై వర్క్‌షాపు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇదిలాఉండగా, వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మే మొదటి వారంలోగా పూర్తిచేసి నిర్మాణాలను వేగవంతం చేయాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు. లబ్దిదారులకు తక్కువ ధరకు స్టీల్ సిమెంట్ ఇచ్చేవిధంగా త్వరలో పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయా పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల విషయమై కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్పందిస్తూ, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ నెల 16న జిల్లా స్థాయి సమీక్ష జరిపారని మంత్రి పొంగులేటి దృష్టికి తెచ్చారు. జిల్లాలో లబ్దిదారులు త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసేలా ప్రత్యేక చొరవ చూపుతామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఏసిపి రాజా వెంకటరెడ్డిని కలిసిన ఇందల్వాయి ఎస్సై సందీప్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త -నిజామాబాద్ క్రైమ్

ఇందల్వాయి ఎస్సై గా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందీప్ కుమార్ నిజామాబాద్ టౌన్ ఏసిపి రాజా వెంకటరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్కను అందజేశారు. ఏసీపి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏసిపి రాజా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నిర్వహణలో నిక్కచ్చిగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యలను సత్వరంగా పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ప్రస్తుతం జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న అధిక వడ్డీ వసూలు దారుల పై శాఖ పరమైన చర్యలు తీసుకునే విధంగా కృషియాలని ఏసిపి రాజా వెంకటరెడ్డి సూచించారు.

## ఇంటర్ సెకండ్ ఇయర్ ఫలితాల్లో 59.25 శాతం ఉత్తీర్ణత

- ఫస్ట్ ఇయర్ లో 53.37% ఉత్తీర్ణత
- వివరాలు వెల్లడించిన డి ఐ ఈ ఓ రవికుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



2024-25 విద్యా సంవత్సరానికి గాను గత మార్చి నెలలో జరిగిన ఇంటర్ వార్షిక పరీక్షలలో జిల్లాలో సెకండ్ ఇయర్ విద్యార్థులు 59.25% ఉత్తీర్ణత సాధించినట్లు ఇంటర్మీడియట్ విద్య అధికారి రవికుమార్ తెలిపారు. మొదటి సంవత్సరంలో విద్యార్థులు 53.37% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. కాగా బాలికల ఉత్తీర్ణత శాతం పైచేయిగా నిలిచిందన్నారు. మొత్తం బాలికలు ద్వితీయ సంవత్సరంలో 70% మంది ఉత్తీర్ణులు కాగా, బాలురు 45 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. అదేవిధంగా మొదటి సంవత్సరంలో బాలికలు 64% సాధించగా బాలురు 41 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. నిజామాబాద్ జిల్లాలో ద్వితీయ సంవత్సరం జనరల్ కోర్సులలో మొత్తం విద్యార్థులు 13,945 మంది హాజరు కాగా వీరిలో 8,117 మంది ఉత్తీర్ణులయ్యారని, వీరిలో బాలికలు 7,657 మంది హాజరుకాగా 5,309 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. కాగా బాలురు 6,288 మంది పరీక్షలకు హాజరు కాగా 2,808 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. అదేవిధంగా సంవత్సరం ఒకేషనల్ లో మొత్తం 2,042 మంది విద్యార్థులు హాజరుకాగా 1,231 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని, వీరిలో బాలికలు 814 మంది పరీక్షలకు హాజరుకాగా 666 మంది ఉత్తీర్ణులయ్యారని, బాలురు 1,228 మంది పరీక్షలకు హాజరు కాగా 565 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. ప్రథమ సంవత్సరం జనరల్ కోర్సుల విద్యార్థులు మొత్తం 15,056 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, 8,035 మంది ఉత్తీర్ణులు అయ్యారని, వీరిలో బాలికలు 8,074 మంది హాజరు కాగా 5,191 మంది ఉత్తీర్ణుల య్యారన్నారు. కాగా బాలురు 6,982 మంది పరీక్షలకు హాజరు కాగా 2,844 మంది ఉత్తీర్ణుల య్యారని, ప్రథమ సంవత్సరం ఒకేషనల్ విద్యార్థులు మొత్తం 2,790 మంది పరీక్షలకు హాజరుకాగా 1,223 ఉత్తీర్ణులయ్యారని, కాగా బాలికలు 1,111 మంది హాజరు కాగా వీరిలో 756 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. బాలురు 1,679 మంది పరీక్షలకు హాజరుకాక 467 మంది ఉత్తీర్ణులయ్యారని వివరించారు.

## ఎల్.ఆర్.ఎస్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**అనధికార లే ఔట్ల క్రమబద్ధీకరణకు అవకాశం**

**ఈ నెల 30లోగా చేసుకుంటే 25 శాతం రాయితీ వర్తింపు**

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

టైమ్స్ ఆఫ్ వార్త -నిజామాబాద్ కలెక్టరేట్



అనధికార లే ఔట్ల క్రమబద్ధీకరణకు, ప్లాట్ల రెగ్యులరైజేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఎల్.ఆర్.ఎస్ 25 శాతం రాయితీ అవకాశాన్ని జిల్లాలోని అర్హులైన వారందరూ నిర్ణీత గడువు లోగా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుంచి మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ. శాంతికుమారితో కలిసి రాష్ట్ర రెవెన్యూ, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూభారతి, ఇందిరమ్మ ఇండ్లు, ఎల్ఆర్ఎస్ తదితర అంశాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 30వ తేదీ నాటితో ఎల్ ఆర్ ఎస్ రాయితీ గడువు ముగుస్తుందని, దానిని పొడిగించబోమని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లాలో అర్హులైన వారందరు ఎల్ ఆర్ ఎస్ రాయితీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని గుర్తు చేశారు. ఎఫ్.టి.ఎల్, నిషేధించిన సర్వే నెంబర్లు మినహా ఎల్.ఆర్.ఎస్ కు దరఖాస్తు చేసుకున్న అందరికీ రెగ్యులరైజేషన్ రుసుము నిర్ణయించడం జరిగిందని తెలిపారు. రుసుము ఎంత అనేది ఎవరైనా తమ సెల్ నెంబర్ ద్వారా లాగిన్ అయ్యి పరిశీలించుకోవచ్చని అన్నారు. ఫీజు చెల్లించేందుకు అర్హత ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుదారులు ఈ నెల 30వ తేదీలోగా నిర్ణీత రుసుము చెల్లిస్తే 25 శాతం రిబేటు వర్తిస్తుందని తెలిపారు. రుసుము చెల్లించిన వారి దరఖాస్తును అధికారులు పరిశీలించి వెంటదివెంట అనుమతి మంజూరు చేస్తారని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో అనేక మంది తమ ప్లాట్లను, అనధికారలే ఔట్లను రాయితీతో కూడిన రుసుము చెల్లించి రెగ్యులరైజ్ చేసుకున్నారని అన్నారు. అనధికారికంగా లేఅవుట్లు చేసి, అందులో 10 శాతం ప్లాట్లను విక్రయించిన వారికి మిగతా ఫ్లాట్లను క్రమబద్ధీకరించుకునే అవకాశం ఉందని కలెక్టర్ సూచించారు. ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో కూడా ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి క్రమబద్దీకరణ చేసుకోవచ్చని తెలిపారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతి మంజూరు చేయడం జరగదని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అర్హులైన వారందరు ఏప్రిల్ 30వ తేదీ లోపు క్రమబద్దీకరణ చేసుకోవాలని, ప్రభుత్వం కల్పించిన రాయితీ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఇప్పటికే ఈ గడువు మార్చి 31తో ముగియగా ప్రభుత్వం ఈ నెలాఖరు వరకు గడువు పొడిగించిందని అన్నారు. రాయితీ వర్తింపునకు ఇదే చివరి అవకాశం అని కలెక్టర్ స్పష్టం చేశారు

TIMES OF VARTHA (23-04-2025)MA_times of varha main (13-2).qxd 4/23/2025 6:32 AM Page 5



# నిజామాబాద్ జిల్లాకు పూర్వ వైభవం తెస్తాం

- జిల్లా కేంద్రంలో మినీ స్టేడియం, సింథటిక్ ట్రాక్, ఇండోర్ స్టేడియం నిర్మిస్తాం
- రైతే దేవుడని నమ్మి రైతు సంక్షేమం కోరుకునే ప్రభుత్వం మాది
- బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో రైతుల పట్ల ప్రవర్తించిన తీరు ఇంకా గుర్తుంది
- ప్రతి పేదవాడు సన్నబియ్యం తినాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం
- బోనస్ ఇవ్వడంతో 25 నుంచి 40 లక్షలకు పంట సాగు పెరిగింది
- దేశ చరిత్రలోనే 2 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి మన రాష్ట్రంలోనే
- త్వరలో శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్, నిజాంసాగర్ ప్రాజెక్టుల పూడిక తీయిస్తాం
- ప్యాకేజీ 21, 22, 23 తెచ్చిన ఘనత ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికే దక్కుతుంది
- జిల్లాను అభివృద్ధి చేయడం మా బాధ్యత
- ప్రజల మెప్పు పొంది మళ్లీ 90 సీట్లతో అధికారంలోకి వస్తాం
- విలేకరుల సమావేశంలో టి పి సి సి చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నిజామాబాద్ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తూ పూర్వ వైభవం తీసుకొస్తామని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మాజీ మంత్రి, బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో రైతులకు అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం శాస్త్రవేత్తలు, ఆదర్శ రైతులు, అనుభవజ్ఞులైన నిపుణులతో మూడు రోజుల పాటు రైతు మహోత్సవ కార్యక్రమం చేపట్టిందని, రైతే దేవుడు అని నమ్మి రైతు క్షేమంగా ఉండాలని కోరుకునే ప్రభుత్వం మాది అని ఆయన అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో రైతుల పట్ల ప్రవర్తించిన తీరు ఇంకా గుర్తుందని, ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులు వరి కుప్పల మీద వేచి చూసిన తరుణాలు ఎన్నో జరిగినాయని,రైతుల మీద లాఠి చార్జీలు, బేడీలు వేసిన చరిత్ర భారత రాష్ట్ర సమితి పార్టీది అని అన్నారు. కేంద్రంలో మోదీ రైతు వ్యతిరేక చట్టాలకు ఓటు వేసిన ఘనత టిఆర్ఎస్ పార్టీది, కానీ సన్నబియ్యం ప్రతి పేదవాడు తినాలన్నది కాంగ్రెస్ లక్ష్యం అని, ప్రతి ఒక్కరికీ నెలకి ఆరు కిలోల సన్నబియ్యం ఇస్తున్నామని ఆయన అన్నారు. వరి పండించిన రైతులకు క్వింటాలుకు 500 రూపాయల అదనంగా బోనస్ ఇవ్వడం ద్వారా 25 నుంచి 40 లక్షలకు సాగి పెరిగిందని, ఇతర ఏ రాష్ట్రంలో పండని విధంగా వరి పంట మన దగ్గర పండిందని, 2 లక్షల మెట్రిక్ టన్నుల దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వరి దిగుబడి వచ్చిందన్నారు. దీనికి కారణం ప్రభుత్వ ప్రోత్సాహకం అని ఆయన స్పష్టం చేశారు. నిజాం సాగర్, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ ల పూడిక తీస్తామని అన్నారు. జిల్లాకు నీరు రావాలని ప్యాకేజీ 21, 22, 23 తీసుకువచ్చిన ఘనత సుదర్శన్ రెడ్డిది అని, ఆ ప్రాజెక్ట్ పూర్తి చేస్తే సుదర్శన్ రెడ్డికి పేరు వస్తుందని దానిని ఆపింది టిఆర్ఎస్ పార్టీ నాయకులని అన్నారు. ఏది ఏమైనప్పటికీ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే నిజామాబాద్ జిల్లాకు పూర్వ వైభవం తీసుకు వస్తాం అన్నారు. ఇంకా లక్షల ఎకరాలకు నీరు అందిస్తామని, నిజామాబాద్ జిల్లా అంటే వ్యవసాయ జిల్లా అనే విధంగా ప్రయత్నం చేస్తూ గుత్ప, అల్లిసాగర్ మరమ్మతులు చేస్తామని అన్నారు. వ్యవసాయం తెలిసిన వాళ్ళుగా నేను సుదర్శన్ రెడ్డి మంత్రిని, ప్రభుత్వాన్ని విన్నవించినా మేరకు జిల్లాకు వ్యవసాయ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల కల సాకారం చేసే ప్రయత్నం చేస్తున్నామని, జిల్లాలో ఎంతో మంది క్రీడాకారులు తయారవుతున్న సందర్భంలో ఇక్కడ మినీ స్టేడియం, సింథటిక్ ట్రాక్ వస్తుంది అని, ఇండోర్ గేమ్స్ ఆడుకోవడానికి ఇండోర్ స్టేడియం నిర్మాణం చేస్తున్నామన్నారు. పారిశ్రామిక విషయంలో ముందుకు వెళ్ళడానికి నందిపేట సేజ్ ను ముందుకు తీసుకువెళ్తామని, షుగర్ ఫ్యాక్టరీ స్థాపనకు సుదర్శన్ రెడ్డి కృషి చేస్తున్నారని, సుదర్శన్ రెడ్డి ప్రజల సేవతో ముందు వెళ్తున్నారని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ కోడి గుడ్డు మీద వెంట్రుకలు లెక్కపెడుతుందని, గడిచిన టిఆర్ఎస్ పార్టీ హయంలో ఫ్యాక్టరీ తేలేదని, అదనంగా ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని గుర్తు చేస్తూ మొసలి కన్నీరు కారుస్తున్నారని అన్నారు. 10 సంవత్సరాల కాలంలో నిజామాబాద్ కు ఏం చేశారో ప్రశాంత్ రెడ్డి చెప్పగలడా అని ప్రశ్నించారు. జిల్లాలో టిఆర్ఎస్ పని అయిపోయిందన్నారు. దేశం మొత్తం తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న పథకాలు గురించి తెలుసుకుంటున్నారని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు, 500 బోనస్, సన్నబియ్యం పంపిణీ వంటి పనుల ద్వారా తెలంగాణ ప్రభుత్వం దేశానికి దిక్సూచిగా మారిందని, కుల గణన చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని, 42 శాతం రిజర్వేషన్ పెంచిన ఘనత కాంగ్రెస్ పార్టీదని, రాహుల్ గాంధీ ప్రతి సందర్భాలో తెలంగాణ గురించే మాట్లాడుతున్నారని అన్నారు. నిజామాబాద్ జిల్లా అభివృద్ధి మా బాధ్యత అని,తెలంగాణలో ప్రజల చేత మెప్పు పొంది మళ్ళీ 90 సీట్లతో అధికారంలోకి వస్తాం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, నూడ చైర్మన్, నగర అధ్యక్షుడు కేశ వేణు, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావేద్ అక్రమ్, పిసిసి మాజీ కార్యదర్శులు రామ్ భూపాల్, రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్, రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు సంతోష్, లవంగ ప్రమోద్, అబ్దుల్ ఏజాజ్, మధు సుధాన్, సిరికొండ గంగారెడ్డి పాల్గొన్నారు.

## పలు అభి వృద్ధి కార్యక్రమాలలో బోధన్ ఎమ్మెల్యే



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో మంగళవారం పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్, గ్రంథాలయ కార్యాలయంలో రీడింగ్ షెడ్ ను ప్రారంభించారు. ఎక్సైజ్ స్టేషన్ ప్రారంభోత్సవంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ పోలీస్ అధికారులు, సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఏసీపీ శ్రీనివాస్, ఇతర ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు. అనంతరం జిల్లాలో మత్తు పదార్థాల వినియోగం పై ఆయన సమీక్షా నిర్వహించారు. మత్తు పదార్థాలను అరి కట్టాలని ఆదేశించారు.పట్టణంలోని 15వ వార్డులో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇళ్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పిసిసి డెలికేట్ గంగా శంకర్,బోధన్ కాంగ్రెస్ నాయకులు తూము శరత్ రెడ్డి,దాము, నాగేశ్వరరావు, హరికాంత్ చారి,చిత్రాల ప్రమోద్ చిన్న, పౌల్, అల్లే రమేష్, సంజీవ్ రెడ్డి, గుండెడి శంకర్, తల్లారి నవీన్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ కి రూ. 17 లక్షల విలువ గల డ్యూయల్ బెడ్స్ అందజేత

### ముఖ్యఅతిథిగా హాజరై అందజేసిన రోటరీ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ శరత్ చౌదరి

### హాజరైన డీఈవో అశోక్, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్, రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ సంయుక్త ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు 174 బంక్ బెడ్స్ (డ్యూయల్ మంచాలు) వితరణ చేశారు. స్థానిక మాక్లూర్ లో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో హాస్టల్ విద్యార్థినుల కోసం రూ.17 లక్షల విలువ గల 174 బంక్ బెడ్స్ రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్, రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ సంయుక్త ఆధ్వర్యంలో అందజేసినట్లు క్లబ్ అధ్యక్షుడు బిరెల్లి విజయరావు, బాలకోటి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోటరీ జిల్లా 3150 గవర్నర్ శరత్ చౌదరి హాజరై మాట్లాడుతూ ఒకానొక సందర్భంలో కస్తూర్బా గాంధీ పాఠశాలకు పర్యటనలో భాగంగా సందర్శించిన సందర్భంలో అక్కడ బాలికలు అన్ని కాలాలలో క్రింద పడుకోవడం చూసి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కస్తూర్బా పాఠశాలలో పైలెట్ ప్రాజెక్టు కింద విద్యార్థులు అందరికీ డ్యూయల్ మంచాలు అందజేయాలని నిర్ణయించి బి జి ఆర్ ఇన్ఫ్రా, మైనింగ్ సంస్థ ప్రతినిధులు బాలకోటి రెడ్డికి సందేశం ఇవ్వడం చే వారు బిజిఆర్ సంస్థ తరఫున సి ఎస్ ఆర్ ఫండ్ క్రింద పైలెట్ ప్రాజెక్టు ద్వారా ఈ డ్యూయల్ మంచాలు అందజేయాలని నిర్ణయించారన్నారు. దీనిలో భాగంగా మాక్లూర్ లో ఈ వితరణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అంతే కాకుండా ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్, నిర్మల్ డిస్టిక్ ఎసిపి ఉపేందర్ రెడ్డి, మిషన్ భగీరథ సూపరిండెంట్ రాజేంద్ర కుమార్, ప్రత్యేక అతిథులుగా అసిస్టెంట్ గవర్నర్ జ్ఞాన ప్రకాష్, జితేంద్ర మలాని, సమగ్ర శిక్ష అధికారి భాగ్యలక్ష్మి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ స్రవంతి, ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. మీరందరూ కూడా విద్యార్థులను ప్రోత్సహించి విద్యార్థి దశలో ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని జీవితంలో సుస్థిర స్థానం సంపాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కార్యదర్శి గంగారెడ్డి, కార్యక్రమ నిర్వాహణాధికారి పి. శ్రీనివాస రావు, కోశాధికారి భరత్ పటేల్, శ్యాంసుందర్ అగర్వాల్, రాజేశ్వర్, ప్రసన్న కుమారి, బాబురావు, హరి ప్రసాద్, దర్శన్ సింగ్ సోఖీ, శ్రీకాంత్ జవహర్, గోవింద్ జవహర్, అంకిత్ ఆగర్వాల్, వైవీ రామ్ మోహన్ రావు, గణేష్ గుప్తా, నర్సింగ్ రావు, పాఠశాల సిబ్బంది, బాలికల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వ్యవసాయ భూమిలో చెట్ల నరికివేతపై సీపీకి పిర్యాదు...




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ శివారులో సర్వే 600/21ఇ, 600/22 లో చెట్ల నరికి వేత పై పోతంగల్ మండలంలోని కల్లూర్ గ్రామానికి చెందిన మహిళా రైతు దంబోయి రాద నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కు మంగళవారం పిర్యాదు చేశారు.తన స్వంత భూమిలో గట్లపైన ఉన్న చెట్లను ధర్మారం గ్రామ నివాసి సుండు యాదగిరి అనే వ్యక్తి కొంత మంది, తనను అడగకుండా చెట్లను నరకి వేవారని, పొలంలో ఉన్న బోర్ బావి లోని పంపు మరియు మోటార్ ని కూడా దొంగిలించే ప్రయత్నం చేశారని కమీషనర్ కు ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నారు.తన భూమిని కౌవులుకు చేస్తున్న సతీష్ అనే వ్యక్తి పైన కూడా దాడి చేసి కొట్టారని పేర్కొన్నారు.ఈ విషయమై 100కు ఫోన్ చేసి, ఎడపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేశానని,కానీ అతని పైన ఎలాంటి చర్యలు తీసుకోలేదని పిర్యాదులో పేర్కొన్నారు. చెట్లను కోసిన యంత్రాని కూడా సీజ్ చెయ్యలేదని, సుండు యాదగిరి పైన కఠినచర్యలు తీసుకోవాలని ఆమె పిర్యాదులో పేర్కొన్నారు.

## నేడు వడ్డేపల్లి ఆత్మలింగేశ్వర ఆలయ వార్షికోత్సవ వేడుకలు...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామ శివారులోని హనుమత్ సమేత ఆత్మలింగేశ్వర ఆలయం 13 వార్షికోత్సవం నేడు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. బాలయోగి పిట్ల కృష్ణ మహారాజ్ విచేయనున్నట్లు తెలిపారు.వార్షికోత్సవం సందర్భంగా ఆలయాన్ని ముస్తాబు చేయడం జరిగిందని ఆలయం ప్రత్యేక పూజలు,రుద్రాభిషేకాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు.భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## బోధన్ లో డాగ్స్ స్క్వాడ్ తో తనిఖీలు..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



జిల్లా పోలీస్ కమిషనర్ సాయి తేజ ఆదేశాల మేరకు యాంటీ నార్కోటిక్ డ్రగ్స్ నిర్మూలనలో భాగంగా మంగళ వారం బోధన్ పట్టణ బస్ స్టాండ్, ఆటో స్టాండ్, శక్కర్ నగర్ ఏరియాలో హోటళ్లు, పాన్ షాపులు, కాలేజీలను డాగ్ స్క్వాడ్స్ తో ఆక స్మికంగా తనిఖీలు నిర్వహించి నట్లు పట్టణ సిఐ వెంకట నారాయణ తెలి పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ మాదకద్రవ్యాల అక్రమ రవాణాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలన్నారు.

## మార్క్సిజం, లెనినిజం, మావో ఆలోచన విధానం వర్ధిల్లాలి



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

మార్క్సిస్టు మహోపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ 155 వ జయంతి,సీపీఐ(ఎంఎల్)పార్టీ 56వ ఆవిర్భావ దినోత్సవం లిసీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు సతీష్హాకామ్రేడ్ లెనిన్ 155 జయంతిని పురస్కరించుకుని సీపీఐ(ఎంఎల్)పార్టీ 56వ ఆవిర్భావహాదినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు.మంగళవారం గాంధారి మండలంలోనిహాొదుర్గం గ్రామంలో సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయం నందు లెనిన్ 155వ జయంతి నిర్వహించారు. ముందుగా లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు సతీష్ మాట్లాడుతు కామ్రేడ్ లెనిన్ జయంతిని వేడుకల ను అందరూ చెయ్యాలని,155 సంవత్సరాల క్రితం, 1870, ఏప్రిల్ 22న రష్యాలోని సింబిర్స్కోహాలో లెనిన్ జన్మించారు అని తెలిపారు.ఎన్ని తరాలు మారినా, మరెన్ని వక్ర భాష్యాలు, సిద్ధాంతాలు ఉద్భవించినా ప్రపంచగమనాన్ని మార్చిన వ్యక్తుల ను ఎవ్వరూ విస్మరించలేరు అన్నారు. మానవజాతి మనుగడ కొనసాగినంత వరకూ, దోపిడీ, పీడనలు తొలగిపోయి, ఎటువంటి వివక్షకూ తావులేని సమసమాజం ఆవిష్కృతం అయ్యేవరకు లెనిన్ అనే మూడక్షరాలు యావత్ సమాజాన్నిప్రభావితం చేస్తూనేఉంటాయిఅన్నారుహా నేడు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను పథకాల పేరుతో మభ్యపెడుతున్నాయని అన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలను, గిరిజనులను అడవి నుండి గెంటి వేయడం దారుణమని తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని విస్మరించి,మనువాదా భావజాలాన్ని చాప కింద నీరులా అమలు చేయడానికి కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు.దున్నేవానికే భూమి దక్కాలని నూతనప్రజాస్వామిక విప్లవం వర్ధిల్లాలనిహాలెనిన్ జయంతి రోజున సీపీఐ (ఎం.ఎల్ ) పార్టీ 56 ఆవిర్భావ ధీనోత్సవాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి ఐదు రోజుల జైలుశిక్ష...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి ఐదు రోజుల జైలు శిక్ష పడినట్లు ఎడపల్లి టౌన్ ఎస్ఐ వంశీ కృష్ణ రెడ్డి తెలిపారు.ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం నిర్వహించిన తనిఖీల్లో డ్రంక్ అండ్ డ్రైవ్లో పరిమితికి మించి మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడిన అంబం గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి ఐదు రోజుల జైలు శిక్ష విధించారు.ఆ వ్యక్తిని స్థానిక పోలీసులు కోర్టులో హాజరుపరచగా బోధన్ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ స్టేట్ మెజిస్ట్రేట్ శేష తల్పసాయి 5రోజులు జైలు శిక్ష విధించారు. మద్యం తాగి వాహనాన్ని నడపడం చట్టరీత్యా నేరమని తాగి వాహనాలు నడపరాదని ఎస్సై వంశీ కృష్ణ రెడ్డి హెచ్చరించారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయంలో సామూహిక కుంకుమార్చన..

### పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం సామూహిక లలితా సహస్రనామ కుంకుమార్చన,పంచామృత అభిషేకం కార్యక్రమములు నిర్వహించారు.దీనిలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని కుంకుమార్చన చేశారు. ఆదిశంకరాచార్య భగవాన్ నామ సంకీర్తన మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అమ్మవారి చరిత్రను తెలియజేశారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ... ఆలయంలో నిర్వహించిన సామూహిక కుంకుమర్చనలో మహిళలు పెద్దఎతున పాల్గొన్నారని, ప్రజలపై ఆ అమ్మవారి దయఉంటే అన్నీ ఉన్నట్లే అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌండిన్య గౌడ సంఘం సభ్యులు, ఆలయ నిర్వాహకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# వెంపటి ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు



## పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకట్రామనర్సమ్మ

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండలం వెంపటి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నిర్వహించిన.. పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామనర్సమ్మ గారు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.... ఇట్టి కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు మంచి మంచి దేశభక్తి పాటలకు,జానపద పాటలకు, డాన్సులు..వేశారు రాణి రుద్రమదేవి, ఝాన్సీలక్ష్మీబాయి వంటి చారిత్రక పాత్రలనుఏకపాత్రాభినయం ద్వారా పోషించి ఆలోచింపజేశారు అలాగే సోది చెబుతాం,మాయల మాంత్రికుడు, ప్లాస్టిక్ భూతం, చాకలి ఐలమ్మ వంటి.. నాటికలను అద్భుతంగా ప్రదర్శించి ఆశ్చర్యపరిచారు,అలరించారు..అనంతరంప్రధానోపాధ్యాయురాలు వెంకట్రామ్నర్సమ్మ గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో, ఉచిత దుస్తులు ఉచిత పాఠ్యపుస్తకాలు అందిస్తున్నామని, నాణ్యమైన విద్య అందుతుందని, దానికోసం ప్రత్యేక కృషి చేస్తున్నామని, ఉన్నత అర్హతలు గల ఉపాధ్యాయులు పాఠశాలలో బోధిస్తున్నారని, వివిధ రకాల ప్రవేశ పరీక్షలకు తరగతుల వారిగా తర్ఫీదునిస్తున్నామని, ప్రతి సంవత్సరం పదుల సంఖ్యలో క్రీడా పాఠశాల,గురుకుల,సైనిక పాఠశాల, ఆదర్శ పాఠశాలలో సీట్లు సాధిస్తున్నామని అన్నారు విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని అత్యున్నత శిఖరాలకు చేరుకోవాలని, క్రమశిక్షణతో రాణించిపాఠశాల పేరు ప్రఖ్యాతలను..రాష్ట్రస్థాయిలో ఇనుమడింప చేయాలని,విద్య, క్రీడలు,ఇతర రంగాలలో రాణిస్తేనే గుర్తింపు లభిస్తుందని , పాఠశాలలో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకున్న పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు సాంస్కృతిక కార్యక్రమాలలోప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటోలను, షీల్డ్ లను అందజేశారు.. పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న మల్లెపాక రవీందర్ వార్షికోత్సవ వేడుకలకు సంబంధించిన నాటికలకు,పాటలకు కొరియోగ్రఫీ చేసినందుకు గాను ప్రధానోపాధ్యాయురాలు గారు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించి వారికృషిని కొనియాడారు, ఈ సాంస్కృతిక కార్యక్రమాలలో ఉపాధ్యాయుడు మల్లెపాక రవీందర్ వేసిన తూర్పు కొండల సూర్యుడు.అనే జానపద నృత్యం ఎంతగానో ఆకర్షించింది, ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది, పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ఆర్థికంగా సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాలకుర్తి ఎల్లయ్య,మల్లెపాక రవీందర్, గట్టు మాధవి, బండారు భవాని, నిమ్మనబోయిన నవీన, జీడి అనిల్ కుమార్, మిట్టగడుపుల విక్రం, మాలోతు కృష్ణ, గుండ్ల ఆంజనేయులు, వాలంటీర్లు శీలోజు రమాదేవి,అబ్బగాని మంజులలు పాల్గొన్నారు..

## అతి త్వరలో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ప్రక్రియ

### తుంగతుర్తి మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండలం లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ మాట్లాడుతూహాహాతుంగతుర్తి మండలం లోని స్థానిక 24 గ్రామ పంచాయతీలలో 23 గ్రామ పంచాయతీ లకు 408 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారన్నారు. ఇందులో భాగంగా సింగారం తండా గ్రామ పంచాయతీని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవడం వలన ఈ గ్రామానికి అత్యధికంగా ఇండ్ల మంజూరు చేసే అవకాశాలు ఉన్నాయి. తుంగతుర్తి మండలానికి కేటాయించిన ఇండ్లలో సింగారం తండా గ్రామపంచాయతీ మినహాయిస్తే, తుంగతుర్తి గ్రామపంచాయతీకి అత్యధికంగా 80 ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు వివరించారు. పూర్తి వివరాలలోకి వెళితేహావెలుగు పల్లి 32 , వెంపటి 40 , అన్నారం 40, బండ రామరం 12, బాపన్ బావి తండా 4, దేవుని గుడి తండా 7, గనుగుబండ 16, గొట్టిపర్తి 35, గుడి తండా 6, కరివిరాల 10, కాశి తండ 7, కేశవపురం 6, కొత్తగూడెం 18, మానాపురం 10, ఏనేకుంట తండా 5, మంచ తండ 7, రామన్నగూడెం 8, రావులపల్లి 18, రావులపల్లి క్రాస్ రోడ్డు 9, సంగెం 14, సూర్య తండ 6, తూర్పు గూడెం 18 . ఇందిరమ్మ ఇళ్లను పలు గ్రామాలలో ఈ విధంగా కేటాయించనైనదని వివరించారు. అంతేకాకుండా ప్రతి గ్రామపంచాయతీ నుండి ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తిచేసి , స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ కి పంపించాలి. తదుపరి చివరి లబ్ధిదారుల ఎంపికను మాత్రం ఎమ్మెల్యే మందుల సామేలు చేస్తారని అన్నారు. ఈ ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఆయన అన్నారు.హాఈ విడుతలో లబ్ధి పొందని వారు మళ్లీ ఆరు నెలల తర్వాత కూడా లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫిజియోథెరపీ క్యాంప్ ఏర్పాటు

### డాక్టర్ సారిక పలు సూచనలు

### దివ్యాంగులకు మెటీరియల్ కిట్ అందజేసిన విద్యాశాఖ అధికారి శ్రీహరి



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండల కేంద్రంలోని మంగళవారం భవిత ప్రత్యేక పాఠశాల కేంద్రంలో మండల విద్యాధికారి శ్రీహరి ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల నరాల బలహీనతతో బాధపడుతున్న ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఫిజియోథెరపీ క్యాంపు ను నిర్వహించరు. ఈ క్యాంపులో వివిధ గ్రామాలకు చెందిన దివ్యాంగులను వ్యాయామ పరీక్ష చేస్తూ డాక్టర్ సారిక తల్లిదండ్రులకు తగు సూచనలు గురించి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..వ్యాయామ పరీక్షను ప్రతిరోజు ఉదయం, సాయంత్రం,పిల్లలకు, తల్లిదండ్రులు చేయించడం ద్వారా నరాల బలహీనత నుండి కోలుకొనే అవకాశాలు చాలా ఉన్నాయని ఆమె తెలిపారు. తదనంతరం గత నెల సర్వ శిక్ష అభియాన్ మరియు అలింకో ఆధ్వర్యంలో జరిగిన నిర్ధారణ శిబిరానికి వచ్చిన దివ్యాంగులకు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ కిట్లను మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి అందజేశారు. ఈ సామాగ్రిని పిల్లలు వినియోగించి తమ తమ సామర్థ్యాలను పెంచుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు శ్రీనివాస్, పెంటయ్య రిసోర్స్ పర్సన్ సాయన్న తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల విచారణలో జాప్యం ఎందుకు..?

### మానవ హక్కుల సహాయక సంఘం జిల్లా అధ్యక్షుడు

### మోసర్ల శ్రీకాంత్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



కామారెడ్డి మెడికల్ కళాశాలలో గతంలో నిర్వహించినటువంటి అవుట్ సోర్సింగ్ విభాగాల్లో చేపట్టిన ఉద్యోగాలను రద్దుచేసి ప్రవేట్ వ్యక్తులకు ఇవ్వాల్సిన అవసరం ఏముందని మానవ హక్కుల సహాయక సంఘ జిల్లా అధ్యక్షుడు మోసర్ల శ్రీకాంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంటాక్ట్ పద్ధతిన నిర్వహించిన ఈ ఉద్యోగాలు రద్దుచేసి ప్రవేట్ కంపెనీకి అప్పజెప్పి ధనార్జనే ధేయంగా పని చేస్తుంటే కలెక్టర్ ఎందుకు స్పందించడం లేద న్నారు. నిరుద్యోగం పేరుట ఒక్కో వ్యక్తి వద్ద అప్లికేషన్ డిడి పేరుతో రూ. 500లను మెడికల్ కళాశాల సిబ్బంది డి డి పేరు తో జమ చేసారన్నారు. మెడికల్ కళాశాలలో ఉన్న 50 పోస్టులకు గాను దాదాపు 1700 మంది అప్లికేషన్లు సమర్పిస్తే గత ఉద్యోగ నియామకాల్లో జాప్యం జరిగిందని రద్దు చేసి,ఓ ప్రైవేట్ సంస్థకు అప్పగించి ఒదన్నారు.ఆ ప్రైవేట్ సంస్థ నిరుద్యోగుల బ్రతుకుల మీద నీళ్లు చల్లుతూ లక్షల్లో డబ్బులు వసూలు చేస్తున్న కలెక్టర్ ఎందుకు స్పందించడం లేదన్నారు. కాంటాక్ట్ పద్ధతిలో నిర్వహించే పోస్టులు ప్రభుత్వ అధికారులచే నియమింపబడాలి గాని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించాల్సిన అవసరం ఎం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ తక్షణమే ఈ విషయమై స్పందించాలన్నారు. లేనియెడల కలెక్టర్ పై మానవ హక్కుల సంఘము విచారణ చేపడుతుందన్నారు. ఇప్పటికైనా మెడికల్ కళాశాలలో జరిగిన అక్రమ నియామకాలను రద్దు చేసి నిరుద్యోగులను ఆదుకోవాలని అన్నారు.

# పుట్టపాక ప్రాథమిక పాఠశాలలో ఘనంగా కాన్వొకేషన్ డే

### గురుకుల సీట్లు సాధించిన 21 మంది విద్యార్థులకు అభినందన సభ

### 5వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు

టైమ్స్ ఆఫ్ వార్త సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురుకుల ప్రవేశ పరీక్షలో సీట్లు సాధించిన 21 మంది విద్యార్థులతో పాటు ఐదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు సోమవారం పాఠశాల ఆవరణలో కాన్వొకేషన్ మరియు వీడ్కోలు అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులంతా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల హెచ్ఎం ఎన్.సి. ఎల్లయ్య మాట్లాడుతూ పుట్టపాక పాఠశాలను ప్రవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తుల సహకారంతో కృషి చేసినట్టు చెప్పారు. గత ఏడాది గురుకుల ఎంట్రన్స్ లో పుట్టపాక పాఠశాల నుంచి 31 మంది విద్యార్థులు సీట్లు సాధించగా ఈ ఏడాది 21 మంది విద్యార్థులు సీట్లు సాధించినట్లు వెల్లడించారు. మరి కొంతమంది విద్యార్థుల పేర్లు వెయిటింగ్ లిస్టులో ఉన్నట్లు తెలిపారు గురుకుల ప్రవేశ పరీక్షలకు ఉపాధ్యాయులందరూ కలిసి ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నట్లు తెలిపారు. గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఇలాగే సహకారం అందిస్తే భవిష్యత్తులోనూ పుట్టపాక పాఠశాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. పాఠశాల అభివృద్ధికి తొడ్పాటు అందిస్తున్న ప్రతి ఒక్కరికి సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మరో అతిథిగా పాల్గొన్న పాఠశాల పూర్వ విద్యార్థి, ట్రస్ట్ ప్రతినిధి మర్రి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలే ఉచిత విద్యను, నాణ్యమైన విద్యను, సరైన జీవన నైపుణ్యాలను విద్యార్థులకు అందిస్తున్నాయన్నారు. అందుకు పుట్టపాక ప్రాథమిక పాఠశాలనే నిదర్శనమని పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలల మాదిరిగానే ఇవాళ ప్రభుత్వ పాఠశాలలోనూ కాన్వకేషన్ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇక్కడి నుంచి ప్రతి ఏటా పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకుల పాఠశాలలకు అర్హత సాధించడం గ్రామానికి గర్వకారణం అన్నారు. పాఠశాలలో నాణ్యమైన విద్య అందించేందుకు తనతోపాటు గ్రామస్తుల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు. గురుకులం సీట్లు సాధించిన విద్యార్థులు సైతం భవిష్యత్తులో ఉన్నతంగా ఎదిగి పాఠశాలతో పాటు పుట్టిన ఊరు పుట్టపాకకు మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. పాఠశాలను జిల్లాలోనే ప్రత్యేకంగా నిలబెడుతున్న ఉపాధ్యాయ బృందానికి ధన్య వాదాలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గ్రాడ్యు యేషన్ డే తరహాలో తలపై టోపీ, గౌన్ దరింప చేసి విద్యా ర్థులనూ ప్రత్యేకంగా అభినందించారు. పుట్టపాక ఎంఎన్ఆర్ ట్రస్ట్ సహకారంతో అందరికి మెమెంటోలు బహుకరించారు. ఇంకా ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీమతి విమల, హేమలత,పద్మావతి,ఏ శ్రీనివాస్,సునీత,చైర్ పర్సన్ జి.కృష్ణవేణి,రజిని, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు .

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు జైలు శిక్షతో పాటు పలువురికి జరిమానా

### మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

### సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం




టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

గత కొన్ని రోజులుగా గౌరవ ఎస్పీ గారి ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణంలోని వివిధ ప్రాంతాలలో వాహనాల తనిఖీలు నిర్వహించగా డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిని ఈరోజు కోర్టు నందు హాజరు పరచగా నలుగురికి జైలు శిక్ష మరియు రూ.2000జరిమానా, తొమ్మిది మందికి రూ. 9000 జరిమానా విధిస్తూ సూర్యాపేట ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి శ్రీమతి బి.వి.రమణ గారు తీర్పు చెప్పినట్లు సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తెలిపారు.ఆదివారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రాల్లో పలు చౌరస్తాల్లో ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.13 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడ్డారు. అనంతరం కోర్టులో హాజరు హాజరుపరచగా నలుగురిలో ముగ్గురికి రెండు రోజులు జైలు శిక్ష, ఒక్కరికి ఒక్కరోజు జైలు శిక్ష రూ. 8,000 జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పినట్లు ఎస్సై తెలిపారు.మద్యం సేవించి ఎవరైనా వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలుశిక్ష తప్పదని హెచ్చరించారు.

# ఘనంగా పుట్ట ఎల్లమ్మ వార్షికోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండలంలోని పెద్ద పోతంగల్ గ్రామంలో గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో పుట్ట ఎల్లమ్మ మూడవ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి బోనాలు సమర్పించారు ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో సాంస్కృతిమ కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు గౌడ కులస్తులు గ్రామ పెద్దలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థుల పట్ల ఆమె చూపిస్తున్న ప్రేమ అభిమానాలు

### అంగన్వాడీ టీచర్ కు ఘనంగా పదవి విరమణ కార్యక్రమం

### వెలకట్టలేనివి.. తాజా మాజీ సర్పంచ్ శివాజీ రావు



టైమ్ ఆఫ్ వార్త- గాంధారి

గాంధారి మండలంలోని బుర్గుల్ గ్రామం లోహసోమవారం సాయంత్రం అంగన్వాడీ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న కులకర్ణి రుక్మిణి బాయి సుధీరంగా బుర్గుల్ గ్రామంలో అంగన్వాడీ టీచర్ గా 37 సంవత్సరాల పాటు విధులు నిర్వర్తించి పదవి విరమణ పొదండం తో గ్రామస్తులు కుటుబ సభ్యులు సోమవారం రోజున రుక్మిణి బాయి కి ఘనంగా శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సర్పంచ్ శివాజీ రావు మాట్లాడుతూ బూర్గుల్ గ్రామం లో సుదీర్ఘంగా 37 సంవచ్చరాల పాటు విధులు నిర్వర్తించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు విద్యార్థుల పట్ల ఆమె చూపిస్తున్న ప్రేమ అభిమానాలు అంత ఇంత కాదన్నారు అప్పాట్లలో అయితే నడవడనికి రోడ్లు కూడా సరిగ్గా ఉండేవి కాదన్నారు మోకలవంటి బురదలో నడుచుకుంటూ వచ్చి వెళ్లేదన్నారు ఈమె వద్ద చదువు అభ్యసించిన పిల్లలు ఈప్పుడు ఉన్నతమైన మంచి స్థాయిలో లో ఉన్నారని అన్నారు ఏదో ఏమైనా మేడం పదవి విరామన పొదడం ఒకరకంగా బాధాకరంగా ఉంటుందని అన్నారు అనంతరం కుటుంబసభ్యులు సుప్రజ శ్రీనివాస్ రావు లో వారి అమ్మ గారికి పాదపూజ కార్యక్రమాలు నిర్వహించారు వచ్చిన వారికి భోజనాలు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కులకర్ణి రుక్మిణి బాయి తోపాటు గ్రామ సర్పంచ్ శివాజీ రావు, మాజీ సర్పంచ్ శ్రీరామ్ రవీందర్, వీడీసీ చైర్మన్ లింగం, రాజులు, శంకర్ రావు, శ్రీనివాస్ రావు, అనంత్ రావు, శ్రీహరి, సత్యనారాయణ లతోపాటు గ్రామస్తులు కుటుంబా సభ్యులు మహిళలు పాల్గొన్నారు

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
23-04-2025


# రామకృష్ణాపూర్ నుండి స్కూల్ బస్సును ఏర్పాటు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సింగరేణి ఏరియాలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని సింగరేణి కార్మికుల ఉద్యోగుల పిల్లల విద్యాభివృద్ధికై రామకృష్ణాపూర్ పట్టణం నుండి మంచిర్యాలకు స్కూల్ బస్సును సింగరేణి యాజమాన్యం ఏర్పాటు చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకట్ స్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు కోరారు. ఈమేరకు మంగళవారం యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఏరియా జిఎం కార్యాలయంలో ఏరియా జిఎం దేవేందర్ వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ఏరియాలోని రామకృష్ణాపూర్ పట్టణంలో సింగరేణి కార్మికుల పిల్లల విద్యాభివృద్ధికై రామకృష్ణాపూర్ పట్టణం నుండి మంచిర్యాలలోని ఇతర పాఠశాలలకు స్కూల్ బస్సును సింగరేణి యాజమాన్యం సాధారణ అద్దె ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని కోరారు. రామకృష్ణాపూర్ పట్టణం లోని యువ కార్మికులు వారి పిల్లలను చాలా మంది ని మంచిర్యాల పట్టణంలోని వివిధ పాఠశాలలో చదివిస్తున్నారని, ఆయా పాఠశాలల యాజమాన్యాలు అధికంగా బస్సు ఫీజులు వసూలు చేయడంతో ఉద్యోగులు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. సింగరేణి ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు వారి పిల్లలకు సైతం ఈ సమస్య మూలంగా ఆసుపత్రిలో పనిచేయడానికి ముందుకు రావడం లేదన్నారు. సింగరేణి యాజమాన్యం గోదావరిఖని, జైపూర్ థర్మల్ ప్లాంట్ లో కార్మికుల పిల్లల కోసం సాధారణ అద్దె పద్ధతిన స్కూల్ బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇదేవిధంగా వచ్చే విద్యాసంవత్సరం నుండి రామకృష్ణాపూర్ నుండి సైతం ఉద్యోగుల పిల్లల విద్యాభివృద్ధికై స్కూల్ బస్సును ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై ఏరియా జిఎం జి దేవేందర్ సానుకూలత వ్యక్తం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఏరియా ఆసుపత్రి పిట్ కార్యదర్శి శ్రీకాంత్, ఈశ్వర్, రవికుమార్, షఫీ, తన్వీర్ హుస్సేన్, బాలకృష్ణ రాజేంద్రప్రసాద్, విజయ కుమారి,తిరుపతి రాకేష్ సురేష్ శ్రీకాంత్ లతో పాటు కార్మికులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# పెద్దమల్లారెడ్డి వరి కొనుగోలు కేంద్రం సందర్శన

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



బిక్కనూరు మండలం పెద్దమల్లరెడ్డి వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సహకార అధికారి రామ్ మోహన్ సందర్శించారు. కొనుగోలు కేంద్రంలో టెంట్, వాటర్, రికార్డు పరిశీలించిన పిమ్మట సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఆఫీసర్ రమేష్, మానిటరింగ్ ఆఫీసర్ నగేష్, సంఘ సీఈఓ మోహన్ గౌడ్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

# ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కలను తొలగించాలి



టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూర్

బిక్కనూర్ మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో సుభాష్ దగ్గర ట్రాన్స్‌ఫార్మర్‌కు పిచ్చి మొక్కల తీగలు ఆనుకున్నాయి. గ్రామంలో తరచూ కరెంటుకు అంతరాయం ఏర్పడుతుంది. విద్యుత్ అధికారులు సిబ్బంది పట్టించుకున్న పాప పోలేదని గ్రామస్తులు కోరుతున్నారు. ఇప్పటికైనా ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఉన్న పిచ్చి మొక్కల తీగలను తొలగించి కరెంటుకు అంతరాయం కలగకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

వర్ధన్నపేట,22ఏప్రిల్,టైమ్స్ ఆఫ్ వార్త:



ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని వర్ధన్నపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బ్యుల అన్నారు. మంగళవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఉపాధ్యాయ బృందంతో బడిబాట నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలలో బోధించే విద్యా విధానాన్ని తల్లిదండ్రులకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్ధన్నపేట ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ పద్ధతిలో క్లాసులు బోధించడం జరుగుతుందన్నారు. ఇలాంటి సౌకర్యాలను విద్యార్థులు తల్లిదండ్రులు అందిపుచ్చుకొని తమ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా నాణ్యమైన విద్యను ఆటపాటలతో విద్యార్థులకు అనుభవం కలిగిన ఉపాధ్యాయుల చేత బోధించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు కార్పొరేట్ మోజులో పడి ప్రభుత్వ విద్యను విస్మరించొద్దన్నారు. లక్షల రూపాయలు ప్రైవేట్ విద్యాసంస్థలకు ఖర్చు చేసి, ఆర్థికంగా చితికిపోవద్దని సూచించారు. కార్పొరేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ బడిలో ఇంగ్లీష్ మీడియం విద్యను బోధిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ సహకారంతో పాఠశాలలో విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.రాజకుమారి, ఎం.అనిత, ఎం.డి.రహీం, జి.సురేష్, గాయల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక రాజ్య స్థాపన కోసం కామ్రేడ్ లెనిన్ పోరాట స్ఫూర్తితో పోరాడుదాం

**సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ వరంగల్ జిల్లా నాయకులు మైదం పాణి**

వరంగల్,22ఏప్రిల్,టైమ్స్ ఆఫ్ వార్త:



దేశంలోని పెట్టుబడి దారి, సామ్రాజ్యవాదుల దోపిడికి వ్యతిరేకంగా పీడిత, తాడిత, అణగారిన వర్గాల ప్రజలంతా ఐక్యమై కార్మికవర్గ రాజ్యాన్ని స్థాపించుకోవాలని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ వరంగల్ జిల్లా నాయకులు మైదం పాణి పిలుపునిచ్చారు. మంగళవారం ఖిలా వరంగల్ కేంద్రంలోని పెట్రోల్ పంప్ సెంటర్ లో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో మార్క్సిస్టు మహోపాధ్యాయులు, రష్యన్ విప్లవ రథసారథి కామ్రేడ్ లెనిన్ 155 వ జయంతి, సిపిఐ (ఎం.ఎల్) 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లెనిన్ చిత్రపటానికి పూలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మైదం పాణి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారీ వర్గాల దోపిడికి కొమ్ముకాస్తూ, పేద ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారీ కంపెనీలకు బ్యాంకు రుణాలు, ఆర్థిక రాయితీలు కల్పిస్తూ, అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు పెంచి పేద ప్రజలపై మోయలేని ఆర్థిక భారాన్ని మోపుతున్నాయని తెలిపారు. ప్రజలంతా లెనిన్ పోరాట స్ఫూర్తితో ఉద్యమించి కుల, మత, ఆర్థిక అసమానతలు లేని సమ సమాజాన్ని స్థాపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు అంకూష్, కట్కూరి చిన్నస్వామి, రమేష్, మియాపురం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీ సైనికులారా తరలి రండి..

**బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు జి. నర్సింహారెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని వివేకానంద నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు జి. నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఓ సమావేశంలో నరసింహారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ఆవిర్భవించి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అంగరంగవైభవంగా రజతోత్సవ సభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని మండిపడ్డారు.కేసీఆర్‌ను చూడాలని, ఆయన మాట వినాలను ఈ నెల 27 కోసం ప్రజలంతా ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా తీర్చిదిద్దితే.. కాం గ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో దిగజార్చిందని విమర్శించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ నుంచి రజతోత్సవ సభకు ప్రజలు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

# నూతనంగా నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ నిర్మాణ పనుల పరిశీలన : వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ లో రూ. 2 కోట్ల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్, మాట్లాడుతూ పీజేఆర్ నగర్ కాలనీలో నిర్మిస్తున్న మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులలో భాగంగా బేస్మెంట్, పిల్లర్ల నిర్మాణాలు పూర్తయ్యాయని అన్నారు. అంబెడ్కర్ విగ్రహం వెనుకవైపు ఉన్న రోడ్డు దిగువున ఉండడంతో ఫంక్షన్ హాల్ నిర్మాణానికి సంబంధించిన మట్టి కిందకు జారి పడుతుందని కాలనీ వాసులు మా దృష్టికి తీసుకురావడం జరిగింది అన్నారు. ఈ సమస్యను శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ తో సంబంధిత అధికారులతో మాట్లాడి ముందువైపు నిర్మించిన విధంగానే వెనుకవైపు కూడా ప్రహరీ గోడ నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయించి సమస్యను పరిష్కరిస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాగేష్ గౌడ్, అంజయ్య యాదవ్, యాదగిరి, అగ్రవాసు, శామ్యూల్, రవీందర్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పీపుల్స్ న్యూస్ ఆధ్వర్యంలో టి డబ్ల్యూ జె ఎఫ్ అధ్యక్షులు పిట్ల శంకర్‌కు సన్మానం

**శుభాకాంక్షలు తెలియజేసిన పీపుల్స్ న్యూస్ అధినేత శ్రావణ్ కుమార్.**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టి డబ్ల్యూ జె ఎఫ్) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడుగా పిట్ల శంకర్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా పీపుల్స్ న్యూస్ తెలుగు దినపత్రిక ఎడిటర్, మేనేజింగ్ డైరెక్టర్ కే శ్రావణ్ కుమార్ గాజులరామారంలోని పత్రిక కార్యాలయంలో కుత్బుల్లాపూర్ (టి డబ్ల్యూ జె ఎఫ్) కుత్బుల్లాపూర్ అధ్యక్షుడు పిట్ల శంకర్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ లో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇవ్వాల్సినటువంటి బెనిఫిట్స్ పై ఇరువురి మధ్య చర్చ జరిగింది. ఇదిలా ఉండగా అధ్యక్షుడు పిట్ల శంకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో జర్నలిస్టుల సమస్యలను రాష్ట్ర అధ్యక్షుడు దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు.

# సేవారత్న అవార్డు గ్రహీత సాదుల పూర్ణచందర్ కు ఘన సన్మానం

వరంగల్,22ఏప్రిల్,టైమ్స్ ఆఫ్ వార్త:



సమాచార హక్కు చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సాదుల పూర్ణచందర్ కు రాష్ట్ర, జిల్లా కమిటీల ఆద్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. సమాచార హక్కు చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పూర్ణచందర్‌కు హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ సంస్థ వారు ఇటీవల కాలంలో రవీంద్రభారతి (హైదరాబాద్) లో ఆయన ప్రజలకు చేసిన సేవలకు గుర్తింపుగా సేవరత్న అవార్డు గోల్డ్ మెడల్ సర్టిఫికెట్ అందించారు. మంగళవారం వరంగల్ సమాచార హక్కు చైతన్య సమితి కార్యాలయంలో రాష్ట్ర, జిల్లా కమిటీల సభ్యులు సేవారత్న అవార్డు గ్రహీత పూర్ణచందర్ ను శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బుధరావు సాంబయ్య, దేవులపల్లి కమలాకర్, తౌటం రమేష్, బెరా రామలీల, మల్లిపెద్ది సునీత, బండి లలిత, పోరండ్ల రాజకుమార్, పూజారి హరిప్రసాద్, గుటోజు వేణు, గందె జగ్గారావు, ఐతం నగేష్, ఆడెపు శ్రీనివాస్, పోరండ్ల శ్రీధర్, మైదం సంజీవ, శ్రీరామ్ మల్లేశం, కొమ్మినేని రాజేందర్, ఎం.డి. సలీం, మిట్టపల్లి ప్రసాద్, ఆవునూరి రమేష్, చెట్టి రమేష్, నారాయణగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ లో ఉత్తమ మార్కులు సాధించిన కోదాటి అక్షిత్ రావు

వర్ధన్నపేట,22ఏప్రిల్,టైమ్స్ ఆఫ్ వార్త:



కోదాటి అక్షిత్ రావు తల్లిదండ్రులు, ఉపాద్యాయుల ప్రోత్సహంతో కష్టపడి చదివి ఇంటర్ మీడియేట్ మొదటి సంవత్సరం ఎంపీసీ లో 470/468 మార్కులు సాధించి, అందరి అభినందనలను అందుకున్నాడు. మంగళవారం వెలువడిన ఇంటర్ మీడియేట్ ఫలితాలలో ఇల్లంద గ్రామానికి చెందిన కోదాటి అరవింద్-రేణుక ల కుమారుడు అక్షిత్ రావు ఉత్తమ మార్కులు సాధించి, తల్లిదండ్రుల పేరును, గ్రామ ఖ్యాతిని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాడు. అక్షిత్ రావు రంగారెడ్డి జిల్లాలోని శ్రీ చైతన్య కళాశాలలో చదివి ఈ ఫలితాలు సాధించాడని తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# లోయలో పడిన వ్యాన్..16 మంది మృతి

దక్షిణ పాకిస్థానలో వేగంగా వెళుతున్న వ్యాన్ లోయలో పడిపోవడంతో మహిళలు, పిల్లలు సహా కనీసం 16 మంది మృతి చెందగా, 30 మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. సింధ్ ప్రాంతంలోని జంషోరో జిల్లాలో సోమవారం ఈ ప్రమాదం జరిగింది. అందిన వివరాల ప్రకారం, కొండ ప్రాంతంలో వ్యాన్ డ్రైవర్ అతి వేగం కారణంగా వాహనం అదుపు తప్పి గంటలో పడిపోయింది. 16 మంది అక్కడికక్కడే మృతి చెందగా, 30 మంది గాయపడ్డారని సమాచారం. పంజాబ్ ప్రాంతంలోని లాపారి నుండి సింధ్ ప్రాంతంలోని బాడిన్‌కు కోల్హి తెగకు చెందిన వ్యక్తులను వ్యాన్ తీసుకెళుతుండగా దర్ఘటనకు గురయింది.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
23-04-2025


# ప్రజల చెంతకు ప్రభుత్వం

## పేదల కష్టాలను తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



- రాష్ట్ర ప్రజల అభిప్రాయాలకు భిన్నంగా ప్రభుత్వం వ్యవహరించదు
- భూభారతి అమలులో ప్రభుత్వ అధికారులు తప్పులు చేస్తే కఠిన చర్యలు తప్పవు
- తెలంగాణ ప్రజలకు వరంగా.. అమృతంగా, భూ భారతి తో సమస్యలకు పరిష్కారం..
- పైలట్ ప్రాజెక్ట్ గా మండలానికి ఒక గ్రామం ఎంపిక..
- భూమికి భద్రత కల్పించనున్న భూ భారతి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

ఎన్నో సంవత్సరాలుగా పేరుకపోయిన ధరణీ భూ సమస్యలకు పరిష్కారం లభించనున్నదని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వలిగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భూ భారతి(ఆర్ ఓ ఆర్)చట్టం పై అవగాహన కొరకు సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షత వహించగా ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరికల్ శాసనసభ్యులు వేముల వీరేశం లు పాల్గొన్నారు. ముఖ్య అతిధిగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ సదస్సులో పాల్గొన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వర్గస్థులైన రోమన్ క్యాథలిక్ మత గురువు పోప్ ఫ్రాన్సిస్ కు నివాళులు అర్పించారు. తదనంతరం భూ భారతి కరపత్రాలను ఆవిష్కరించారు. సభ ప్రారంభానికి ముందుగా భూ భారతి (ఆర్ఓఆర్ )చట్టం పై జిల్లా కలెక్టర్ హనుమంతరావు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఏర్పాటు చేసి చట్టం లోని ప్రతి ఒక్క అంశాన్ని సమగ్రంగా ప్రజలకు వివరించారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... భూ భారతి చట్టాన్ని పటిష్టంగా అమలు పరిచేందుకు తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ మినహా మిగిలిన 32 జిల్లాలలో 4జిల్లాలను పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసామని, ఆయా జిల్లాలలో జిల్లాకు ఒక మండలము ఎంపిక చేసి భూ భారతి (రికార్డ్స్ ఆఫ్ రైట్స్) చట్టం అమలు చేస్తున్నామన్నారు. 2025, మే 1వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా మిగతా 28 జిల్లాలోనూ జిల్లాకు ఒక మండలము ఎంపిక చేసి భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు పరుస్తామన్నారు.

గతంలో సాదా బైనామా ధరణిలో అమలు అయ్యే అవకాశం లేకపోవడంతో కోర్ట్ కూడా ఏమీ చేయలేకపోయిందని అన్నారు. గతంలో ధరణి ద్వారా ప్రభుత్వం స్వీకరించి, పరిష్కారం కాని 9.26 లక్షల దరఖాస్తులను భూభారతి లో పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వ భూములైన రెవెన్యూ బంచరాయి పోరంబోకు, సీలింగ్ పట్టా, ఫారెస్ట్, భూదాన్,వక్ఫ్, దేవాదాయ భూములు కబ్జా చేసిన వారు ఎంతటి వారైనా విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవడమే గాక పోర్టల్ ద్వారా ఫిర్యాదులు అందించి నట్లయితే తిరిగి తీసుకోవడం జరుగుతుందని, ఆక్రమించిన వారు ఎంతటి వారైనా, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి హెచ్చరించారు. ఆరోగ్యశ్రీ ద్వారా నిరుపేదలకు 10లక్షల వరకు వైద్య సదుపాయాలు, 200 వాట్స్ ఉచిత విద్యుత్, 500 రూలకే వంటగ్యాస్ సిలిండర్, ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం తో పాటు 6వేల కోట్లు వెచ్చించి ధనికులతో సమానంగా నిరుపేదలు కూడా సన్నబియ్యం తో కడుపునిండా భోజనం చేయాలని గొప్ప ఉద్దేశ్యం తో సన్నాలు పండించిన రైతులకు బోనస్ గా 500 రూ.లు బోనస్ ఇవ్వడం జరిగిందన్నారు. రైతును రాజు చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. శిథిలావస్థకు చేరుకున్న తహశీల్దార్ కార్యాలయాల నూతన భవన నిర్మాణాలకు నివేదికలను పంపితే నిధులు మంజూరు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే ప్రజాప్రతినిధులు కోరిక మేరకు అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తానన్నారు.

జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ...ధరణిలో అప్పీల్ వ్యవస్థ లేదని, నేరుగా కోర్ట్ కు మాత్రమే వెళ్ళవలసి వచ్చేదన్నారు. భూభారతి చట్టంలో అప్పీల్ వ్యవస్థ ఉండడం ద్వారా సమస్యలు పరిష్కార మవుతాయని, చట్టం అమలు పరిచేందుకు తహసీల్దార్ లు రెవెన్యూ సిబ్బందితో గ్రామాలకు వస్తారని, దరఖాస్తు స్వీకరించడమే కాకుండా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారని, లేని పక్షంలో ఆర్డీఓ కు అప్పీల్ చేసుకోవచ్చునని, అప్పటికీ పరిష్కారం కాకపోతే కలెక్టర్ ను కలవాల్సి ఉంటుందన్నారు. సమస్య జటిలం అయితే ఆపై ట్రిబ్యునల్ పరిష్కరిస్తుందన్నారు. ఇకపై భూముల సర్వే నెంబర్లు నమోదు చేయడమే కాకుండా, సర్వేయర్ తో హద్దులు ఏర్పాటు చేయించి మ్యాపులతో సహా భూ రికార్డులలో నమోదు చేస్తూ, కంప్యూటరీకరణ చేస్తామని,భూ భద్రత కై ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో సంబంధిత భూ రికార్డులను భద్రపరుస్తామన్నారు. భూసమస్యలు ఇకపై ఉండవన్నారు. అనంతరం మంత్రికి శాలువాలను కప్పి చిత్రపటాలను అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ)వీరారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆవేజ్ చిస్తీ, భువనగిరి మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు, వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా నాయక్, ఆర్డీఓ లు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రెగ్యులరైజేషన్ కోసం జెఎన్‌టియూహెచ్ లో కాంట్రాక్టు అధ్యాపకుల నిరవధిక సమ్మె

### రెగ్యులరైజేషన్ చేయాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్నటువంటి 1176 మంది కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 19వ తారీకు నుండి సమ్మె బాట పట్టినటువంటి జేఎన్టీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్లు. గత 15 – 20 సంవత్సరాల నుండి అన్ని విద్యార్హతలు కలిగి ఉండి విద్యార్థులను జాతీయ అంతర్జాతీయ స్థాయి సంస్థలలో ఉద్యోగము పొందే విధంగా శిక్షణనిస్తూ వారు మాత్రం ఉండి లేని జీతలాతో జీవితాలను గడుపుతూ ఈ ప్రభుత్వాలని రెగ్యులరైజేషన్ చేయాలని కోరుతున్నప్పటికీ ఈ ప్రభుత్వాలు కంటి తూడూపు చర్యగా ఎంతోకొంత జీతం పెంచి వీరి సమస్యను తొలగించుకుందామని అనుకుంటున్నాయి కానీ విశ్వవిద్యాలయాలను దేవాలయాలుగా భావించి వారి జీవితం మొత్తం కూడా ఈ విశ్వవిద్యాలయలలో దార పోసి చివరికి జీవో నెంబర్ 21 ద్వారా వీరిని విశ్వవిద్యాలయాల నుండి పంపించేందుకు నేటి ప్రభుత్వము ప్రయత్నం చేస్తుంది జీవో నెంబర్ 21 లో యూజీసీ ఏఐసిటి ఎన్సిటీఈ ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇలా జాతీయ సంస్థలలో ఉన్నటువంటి విద్య అర్హతలకు అతీతంగా జీవో నెంబర్ 21 లో విద్యా అర్హతలు పొందుపరిచి వీరిని ఇబ్బందులకు గురి చేస్తుందని 1176 మంది కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రాష్ట్రంలో పాలిటెక్నిక్ కళాశాలలో పనిచేస్తున్న, డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులను రెగ్యులరైజేషన్ చేయడం జరిగింది . అదేవిధంగా దేశంలోని వివిధ రాష్ట్రాలలో విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులని రెగ్యులరేషన్ చేయడం కూడా జరిగింది అదే విధంగా నేడు తెలంగాణ రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న వారిని రెగ్యులరైజేషన్ చేయాలని కోరుతున్నాము లేని పక్షంలో అన్ని విశ్వవిద్యాలయాల్లో ఉద్యమాన్ని ఉధృతం చేసి విద్యార్థులని నాన్ టీచింగ్ స్టాఫ్ తో మెమకమై ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని కూడా డిమాండ్ చేస్తున్నాము తక్షణమే రెగ్యులరేషన్ చేయాలి లేని తరుణంలో తక్షణమే యూజీసీ పే స్కేల్ హెచ్ఆర్ఏ డి ఎ మూడు శాతం అన్యువల్ ఇంక్రిమెంట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో జేఎన్టియూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ హైదరాబాద్, జెఎన్టియూ కాలేజ్ ఆఫ్ మేనేజ్మెంట్, ఇతర యూనిట్ల అసిస్టెంట్ ప్రొఫెసర్స్ కాంట్రాక్ట్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటకులపై ఉగ్రపంజా

మొదటి పేజీ తరువాయి)..

ఉగ్రవాదుల దాడి వార్త నగరానికి చేరగా ఆర్మీ, సిఆర్పిఎఫ్, స్థానిక పోలీసులు హుటాహుటిని బైసరన్ మైదానానికి తరలివెళ్లారని సీనియర్ పోలీస్ అధికారి ఒకరు తెలిపారు. ఉగ్ర ముష్కరుల కోసం పెద్ద ఎత్తున గాలింపు ప్రారంభించినట్లు, భద్రతా దళాలు అన్ని వైపుల నుంచి గాలిస్తున్నట్లు అధికారులు తెలియజేశారు. మంగళవారం మధ్యాహ్నం వరకు పర్యాటకులతో కళకళలాడుతున్న పహల్‌గామ్ రిసార్ట్ ఉగ్ర దాడి అనంతరం నిర్మానుష్యంగా మారిపోయిందని, పర్యాటకులు ప్రాణ భయంతో ఆ ప్రదేశాన్ని వీడారని అధికారులు చెప్పారు. మరో వైపు ఈ ఘటనకు తమదే బాధ్యత అని లష్కరే తోయిబా అనుబంధ సంస్థ రిసిస్టెన్స్ ఫ్రంట్ ప్రకటించుకుంది.

జెకెకు వెళ్లాలని అమిత్ షాకు ప్రధాని మోడీ ఆదేశం : జమ్మూ కాశ్మీర్‌లో టూరిస్టులపై ఉగ్ర దాడి నేపథ్యంలో ప్రస్తుతం సౌదీరేబియాలో ఉన్న ప్రధాని మోడీ కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షాతో మాట్లాడి, పరిస్థితిని సరిదిద్దేందుకు తగిన చర్యలు అన్నీ తీసుకోవలసిందిగా కోరారు. జెకెను సందర్శించాలని అమిత్ షాను మోడీ కోరినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఉగ్రవాదుల దాడి నేపథ్యంలో జమ్మూ కాశ్మీర్‌లో పరిస్థితిని సమీక్షించేందుకు కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా మంగళవారం రాత్రి ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో శ్రీనగర్ చేరుకుని ఉన్నతస్థాయి అధికారులతో పరిస్థితినిసమీక్షించారు. దేశ రాజధానిలో ఉన్న జెకె లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, కేంద్ర హోమ్ శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్, ఐబి డైరెక్టర్ తపన్ డెకా, కొద్ది మంది సీనియర్ అధికారులు కూడా అమిత్ షా వెంట వెళ్లారు. 'పహల్‌గామ్‌లో పర్యాటకులపై ఉగ్ర దాడికి ఆవేదన చెందాను. మృతుల కుటుంబాలకు నా సానుభూతి. ఈ పైశాచిక కృత్య ంలో పాల్గొన్నవారిని క్షమించేంది లేదు. వారిపై విరుచుకుపడతాం' అని అమిత్ షా తెలిపారు.

రాష్ట్రపతి సంతాపం : పహల్‌గామ్ ఉగ్రదాడి దిగ్భ్రాంతికరం. ఇదొక అమానవీయ చర్య.అమాయకులైన పౌరులను లక్ష్యంగా చేసుకోవడం భయానకం. ఇది క్షమించరానిది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా.

## సివిల్స్ లో మహిళా శక్తి

మొదటి పేజీ తరువాయి)..

తమిళనాడులోని వెల్లూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విఐటి) నుంచి ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌లో బిటెక్ పట్టభద్రుడైన డోంగ్రే అర్చిత్ పరాగ్ తన ఆప్షనల్ సబ్జెక్ట్‌గా ఫిలాసఫీని ఎంపిక చేసుకున్నట్లు యుపిఎస్‌సి తన ప్రకటనలో తెలియజేసింది. అహ్మదాబాద్‌లోని గుజరాత్ టెక్నలాజికల్ యూనివర్శిటీ నుంచి కంప్యూటర్ ఇంజనీరింగ్‌లో బిటెక్ పట్టభద్రురాలైన షా మార్గి చిరాగ్ తన ఆప్షనల్ సబ్జెక్ట్‌గా సోషియాలజీతో నాలుగవ ర్యాంక్ పొందారు. ఢిల్లీలోని గురు గోబింద్ సింగ్ ఇంద్రప్రస్థ యూనివర్శిటీ నుంచి కంప్యూటర్ సైన్స్‌లో బిటెక్ పట్టభద్రుడైన ఆకాశ్ గార్గ్ తన ఆప్షనల్ సబ్జెక్ట్‌గా సోషియాలజీతో ఐదవ ర్యాంకు సాధించారు. మొదటి ఐదు స్థానాలు పొందిన అభ్యర్థుల్లో ముగ్గురు మహిళలు, ఇద్దరు పురుషులు ఉన్నారు. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్ సహా 25 పైచిలుకు సర్వీసుల్లో వెయ్యికి పైగా పోస్టులు ఉన్నాయి. ప్రిలిమనరీ, మెయిన్స్ పరీక్షల అనంతరం మొత్తం 2845 మంది అభ్యర్థులు తుది దశగా జరిగే ఇంటర్వ్యూకు అర్హత సాధించారు. సివిల్ సర్వీసెస్ ఎంపిక ప్రక్రియలో భాగంగా నిరుడు జూన్ 16న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించగా జూలై 1న ఫలితాలు వెలువడ్డాయి. ప్రిలిమినరీ పరీక్షకు 992599 మంది అభ్యర్థులు దరఖాస్తు చేయగా 583213 మంది మాత్రమే హాజరయ్యారు. అనంతరం సెప్టెంబర్ 20 నుంచి 29 వరకు మెయిన్స్ పరీక్షలు జరిగాయి. వాటి ఫలితాలను డిసెంబర్‌లో ప్రకటించారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే చెరువులు అభివృద్ధి..

### మిగిలిన చెరువులను అభివృద్ధి చేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు వినతి.. ఎమ్మెల్యే కృష్ణా రావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్


టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



బిఆర్ఎస్ ప్రభుత్వంలో చెరువుల అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే కొన్ని చెరువులను అభివృద్ధి చేశమని కూకట్ పల్లి నియోజకవర్గంలో మిగిలిన చెరువులను అభివృద్ధి చేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ లు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నియోజకవర్గంలో ఉన్నటువంటి 9 చెరువులు రెండు కుంటలు కాజ కుంట, హౌసింగ్ బోర్డు సంబంధించినటువంటి కుంటలను అభివృద్ధి చేయాలని అందులో ఐడీఎల్ చెరువు, బోయిన చెరువును, ములకత్వ చెరువు నల్ల చెరువులో కొంత భాగం సుందరీకరణం చేశామని వాటిపై కోర్టులో కేసులు ఉండటం వలన పూర్తిగా అభివృద్ధి జరగలేదని దానిపై కమిషనర్ న్యాయస్థానం ద్వారా వివరాలను సేకరించి నియోజకవర్గంలో మిగిలిన చెరువులను సుందరీకరణం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. చెరువు పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి భూయజమానులు కావచ్చు మరియు కొనుగోలు చేసిన వారు కావచ్చు ఎవరైనా వారికి టీడీఆర్ ఇచ్చి అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. భూ యజమానులకు టిడిఆర్ ఇచ్చే సమయంలో వారి దగ్గర కొనుగోలుదారులు ఎవరో అమ్మిన వారెవరో నిజ నిజాలు తెలుసుకొని వారికి టిడిఆర్ ఇచ్చే విధంగా ప్రయత్నం చేయాలని చెరువులను అభివృద్ధి చేసే సమయంలో నల్లచెరువు ఐడియల్ చెరువు లాంటి వాటికి నాల డైవర్షన్ ఏర్పాటు చేసి అభివృద్ధి పనులు ఆలస్యం జరుగకుండా పనులు చేపట్టాలని ఎమ్మెల్యే హైడ్రా కమిషనర్ రంగనాథుని కోరారు. అదేవిధంగా నియోజకవర్గంలో చెరువుల అభివృద్ధి చేసే సమయంలో పార్టీలకు అతీతంగా ఎవరైనా కబ్జాలకు పాల్పడినా వారిపైన చర్యలు తీసుకోవాలి తప్ప అభివృద్ధిలో మాత్రం ఎక్కడ జాప్యం జరగకుండా పనులు చేయాలన్నారు. వినతి పత్రాన్ని స్వీకరించిన అనంతరం హైడ్రా కమిషనర్ సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి భూ యజమానులకు కొనుగోలుదారుల వివరాలను సేకరించి టిడిఆర్ ఇప్పించి అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. అదేవిధంగా అమృత నగర్ తాండవాసులు వర్షాలు వస్తే మునిగిపోయి డ్రైనేజ్ నీరు ఇండ్లలోకి వచ్చే ప్రాంతంలో ఉన్నటువంటి తాండావాసులకు ఇప్పటికే 70 మంది కుటుంబాలకు గత ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇప్పించమని పెండింగ్ లో ఉన్నటువంటి 60 మంది నిరుపేదలకు కైతలాపూర్ లోని డబల్ బెడ్ రూములు ఇప్పించి నిరుపేదల కుటుంబాల ఆరోగ్యలను కాపాడే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కోరారు...

# ఇంటర్ ఫలితాలలో శ్రీ హర్ష విజయకేతనం

## ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందించిన కళాశాల చైర్మన్ పల్లె భూమేష్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని శ్రీ హర్ష జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి, విజయకేతనం ఎగురవేశారు. ప్రకటించిన ఫలితాలలో బైపిసి ప్రథమ సంవత్సరం లొ రంగు సంజన 432/440, రాగోల నీతు 430/440 , ఎంపీసి లో నిమ్మతి స్పందన 454/470, సిఈసి లో అంజుమ్ 477/500, ఆరీభ ఈశాల్ ఎంపీసి 434/470, లక్కం సాగరిక 433/470, శనిగారపు దివ్యశ్రీ 427/470, బైపిసి లో దుర్గం శిరీష 407/440, సిఈసి లో గడ్డం నిత్యశ్రీ 448/500, కురిసింగ హిరణ్య రావు 417/500 ఎంపిహెచ్డబ్ల్యులో దండేరా రాజేశ్వరి 476/500, ఎంఎల్టి లో ఆకునూరి అమూల్య 467/500 ఎంపిహెచ్డబ్ల్యు ద్వితీయ సంవత్సరంలో పంబాల వర్ష 955/1000 , ఏసీపి ద్వితీయ సంవత్సరంలో మానేపల్లి రాజేశ్వరి 950/100మార్కులను సాధించి, కళాశాల కీర్తి ప్రతిష్టలను నిలబెట్టారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ పల్లె భూమేష్ మాట్లాడుతూ, విద్యార్థులు రానున్న రోజులలో మంచి ఫలితాలను సాధించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కళాశాలలో విద్యనభ్యసించిన మరెందరో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల పల్లె భూమేష్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పోటు మనోహర్ రెడ్డి , తనుగుల శ్రావణ్ ప్రిన్సిపాల్ ఆరె లావణ్య,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అనిత ఠాకూర్ పాల్గొని విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999